వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 132 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | అక్టోబర్ 2024 | వెల : రూ 10/-






## ఇక అధికారికంగా సదర్ వేడుకలు

- ఏటా ప్రభుత్వమే నిర్వహిస్తుంది
- యాదవ సమాజం రాజకీయంగా ఎదగాలి
- యాదవులు అవకాశాలు అందిపుచ్చుకోవాలి
- ఎన్ని శక్తులు అడ్డొచ్చిన అభివృద్ధి ఆగదు
- ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన సదర్ వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వమే ఏటా సదర్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుందని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ప్రకటించారు. పశుసంపద వృద్ధికి యాదవులు చేస్తున్న కృషి చాలా గొప్పదనీ, వారు రాజకీయంగా అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం

-మిగతా 2లో



## రాష్ట్రంలో పాలన గాడి తప్పింది

- మూసీపై రేవంత్‌రెడ్డి ప్రణాళికను బయటపెట్టాలి
- ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, జి.కిషన్‌రెడ్డి

హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన గాడితప్పిందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాల ప్రజల్లోనూ తీవ్ర అసంతృప్తి పెరిగిపోతున్నదని చెప్పారు. మూసీపై తన ప్రణాళిక ఏంటి?

-మిగతా 2లో



## బామ్మర్ది ఫాంహౌస్‌లోనే రేవ్ పార్టీలా?

- అక్కడే ట్విట్టర్ టిల్లు, కుటుంబసభ్యులున్నట్లు సమాచారం
- సుద్దపూసను తప్పించారనే వార్తలు
- సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్న డ్రగ్స్‌పై రాజీధోరణి ఎందుకు?
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్

బామ్మర్ది జన్వాడ ఫాంహౌస్‌లో రేవ్ పార్టీలా సుద్దపూస ట్విట్టర్ టిల్లు ఇదేంది? అని కేటీఆర్‌ను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. ఆ ఫామ్‌హౌస్ లోనే కేటీఆర్, అతని కుటుంబ సభ్యులున్నట్టు సమాచారముందని తెలిపారు. ఆ సుద్దపూసను కావాలనే కేసు నుంచి తప్పించారనీ, తూతూమంత్రంగా తనిఖీలు నిర్వహించారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రాజీరాజకీయాలకు పాల్పడటమని

-మిగతా 2లో



## ఆన్‌లైన్ స్కామ్‌లపై అవగాహన అవసరం

మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ

ఆన్‌లైన్ స్కామ్ లపై ప్రజలకు అవగాహన అవసరమని ప్రధాని మోడీ అభిప్రాయపడ్డారు. ఆదివారం ఆయన 'మన్ కీ బాత్' 115వ ఎపిసోడ్‌లో ప్రసంగించారు. దీపావళి పండగకు ముందుగానే శుభాకాంక్షలు తెలిపారు. డిజిటల్ మోసాలపై ఆందోళన వద్దని మోడీ ప్రజలకు సూచించారు. ఇలాంటి సందర్భం

-మిగతా 2లో



## కేటీఆర్ బామ్మర్ది ఫామ్‌హౌస్‌లో రేవ్‌పార్టీ..?

- పోలీసుల మూకుమ్మడి దాడి
- రాజ్ పాకాల ఇంట్లోనూ తనిఖీలు, అడ్డుకున్న బీఆర్ఎస్ శ్రేణులు
- పోలీసులకు, నాయకులకు మధ్య వాగ్వివాదం, అరెస్టు
- ఇది రాజకీయ కుట్ర: బీఆర్ఎస్

శంకర్‌పల్లి, మియాపూర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఫామ్‌హౌస్‌లో శనివారం అర్ధరాత్రి రేవ్ పార్టీ జరిగినట్టు తెలుస్తోంది. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలంలోని

-మిగతా 2లో



## నవంబర్ 26న పార్లమెంట్ ప్రత్యేక భేటీ

రాజ్యాంగానికి ఆమోదం లభించి 75 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా..

న్యూఢిల్లీ

రాజ్యాంగానికి ఆమోదం లభించి 75 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా నవంబర్ 26న పార్లమెంటు ఉభయ సభలు ప్రత్యేకంగా సమావేశం కానున్నాయి. 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమో దించిన పార్లమెంట్ సెంట్రల్

-మిగతా 2లో

## ఎన్ని కేసులు పెట్టినా కాంగ్రెస్‌పై పోరాటం ఆగదు



- హామీలు అమలు చేయలేకనే మా కుటుంబాలపై దాడులు
- గృహ ప్రవేశ ఫంక్షన్ రేవ్ పార్టీ ఎలా అవుతుంది
- సీఎం రేవంత్‌రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకోవాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక

హైదరాబాద్

ఎన్ని కేసులు పెట్టినా, జైళ్లకు పంపినా కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాటం అగదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. తన బావమరిది రాజ్ పాకాలకు చెందిన ఫామ్‌హౌస్ దాడి కేసుకు సంబంధించి ఆయన ఆదివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. 11 నెలల వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిల్లర

-మిగతా 2లో



## ఇరాన్‌పై దాడికి పలు దేశాల ఖండన

-పశ్చిమ దేశాలు మౌనం

టెహ్రాన్

ఇరాన్‌పై ఇజ్రాయిల్ దురాక్రమణపూరిత దాడిని పలు దేశాలు ఖండించాయి.పశ్చిమ దేశాలు మాత్రం మౌనం

-మిగతా 2లో

# ఇక అధికారికంగా సదర్ వేడుకలు

(మొదటి తరువాయి)

చేసుకోవాలని చెప్పారు. హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ నేతృత్వంలో తెలంగాణ సదర్ సమ్మేళనం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, సింగర్ రాహుల్ సిప్లిగంజ్ తది తరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దున్నపోతు లను అందంగా అలంకరించి, వాటితో పలు విన్యాసాలు చేయించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ హైదరాబాద్ నగరాభివృద్ధిలో యాదవుల పాత్ర ప్రముఖమైనదని చెప్పారు. నగరంలో సదర్ ఉత్సవాలు నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణమనీ, ఇకపై ఏటా రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా వీటిని నిర్వహిస్తుందన్నారు. సదర్ సమ్మేళనాన్ని ప్రతీ గ్రామానికి తీసుకెళ్లాల న్నారు. యాదవులు రాజకీయంగా ఎదగాలనే అనిల్‌కుమార్ యాదవ్‌ను రాజ్య సభకు పంపించామన్నారు. భవిష్యత్‌లో రాజకీయాల్లో యాదవులకు సము చిత స్థానం కల్పిస్తామన్నారు. అప్పట్లో మూసీ పరివాహక ప్రాంతాల్లో యాద వులు పశుగ్రాసాన్ని పెంచుకునేవారనీ, మురికి కూపంగా మారిన మూసీకి పునరుజ్జీవం కల్పిద్దామనీ చెప్పారు. నగరాభివృద్ధికి యాదవులు అండగా నిల వాలనీ, ఎన్ని దుష్టశక్తులు అడ్డొచ్చినా హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేబాధ్యత కాంగ్రెస్‌పార్టీదేనని అన్నారు. మూసీ పరివాహక ప్రాంత వాసుల జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తున్నామని తెలిపారు. కురు క్షేత్రంలో అధర్మం ఓడిందనీ, యాదవులు ధర్మంవైపు నిలబడాలని కోరారు.

# కేటీఆర్ బామ్మర్ది ఫామ్‌హౌస్‌లో రేవ్‌పార్టీ..?

(మొదటి తరువాయి)

జన్వాడలోని రాజ్ పాకాల ఫామ్‌హౌజ్‌పై ఎస్‌ఓటీ, మోకిలా పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు మూకుమ్మడిగా శనివారం అర్ధరాత్రి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భారీగా విదేశీ, స్వదేశీ మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో రాయదుర్గంలోని రాజ్ పాకాలతోపాటు అతని సోదరుని ఇంట్లోనూ ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో బీఆర్‌ఎస్ నేతలకు, పోలీసులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. దాంతో పోలీసులు బీఆర్‌ఎస్ నేతలను అరెస్టు చేశారు. ఇదిలా ఉంటే ఇదంతా సీఎం రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో కేటీఆర్‌పై జరుగుతున్న కుట్రగా బీఆర్‌ఎస్ నేతలు అభివర్ణించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జన్వాడలోని కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఇంట్లో రేవ్ పార్టీ జరుగుతున్నట్టు పోలీసులకు పక్కా సమాచారం అందింది. వెంటనే ఎస్‌ఓటీ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ పార్టీలో 35 మంది పాల్గొనగా.. ఇందులో 21 మంది పురుషులు, 14 మంది మహిళలు ఉన్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఈ పార్టీ నడిపించినట్టు సమాచారం. ఈ దాడుల్లో 7 లీటర్ల విదేశీ మద్యం బాటిల్స్‌ను సీజ్ చేశారు. రాజేంద్రనగర్ ఏసీపీ ఆదేశాల మేరకు పార్టీలో పాల్గొన్న విజరు మద్దూరికి మోకిలా పోలీసులు పరీక్షలు నిర్వహించగా డ్రగ్స్ పాజిటివ్



వచ్చినట్టు సమాచారం. ఈ మేరకు విజరు మద్దూరి ఏ1గా, రాజ్ పాకాల ఏ2గా కేసు నమోదు చేసి మోకిలా సీఐ వీరబాబు ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

**రాయదుర్గంలోని రాజ్ పాకాల ఇంట్లోనూ తనిఖీలు**

జన్వాడ ఫామ్‌హౌజ్‌లో రేవ్ పార్టీ నేపథ్యంలో రాయదుర్గంలోని ఒరియాన్ విల్లాలోని రాజ్ పాకాల ఇంట్లో ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అక్కడ రాజ్ పాకాల లేకపోవడంతో కొద్ది సేపు ఎదురుచూశారు. అనంతరం అతను తన సోదరుని ఇంట్లో ఉన్నట్టు సమా చారం రావడంతో అక్కడికి వెళ్లిన ఎక్సైజ్ పోలీసులకు అక్కడా రాజ్ పాకాల ఆచూకీ లభించలేదు. అతను పరారీలో ఉన్నట్టు సమాచారం. కాగా, రాజ్ పాకాల సోదరుని ఇంట్లో కూడా తనిఖీలు నిర్వహించారు. ఈ సమయంలో అక్కడికి చేరుకున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు మాగంటి గోపినాథ్, వివేకానందగౌడ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తనిఖీలు చేస్తున్న ఎక్సైజ్ పోలీసులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. సెర్చ్ వారెంట్ లేకుండా ఎలా దాడులు నిర్వహిస్తారని బీఆర్‌ఎస్ నేతలు పోలీసులను ప్రశ్నించారు. దాంతో ఇరువురి మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. బీఆర్‌ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నేతలు మాట్లాడుతూ.. కేటీఆర్ బంధువులు తమ ఇంట్లో వ్యక్తిగతంగా పార్టీ చేసుకున్నారని తెలిపారు. కేటీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక ఇలా తమ పార్టీకి సంబంధించిన కుటుంబ సభ్యులపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తనిఖీలు నిర్వహించమని ఏ చట్టం చెప్తుందో పోలీసులు చెప్పాలని ప్రశ్నించారు. ఇలాంటి రాజకీయ కక్షలకు తమ పార్టీ భయపడేది లేదని స్పష్టం చేశారు.

# బామ్మర్ది ఫాంహౌస్‌లోనే రేవ్ పార్టీలా?

(మొదటి తరువాయి)

సిగ్గుచేటని విమర్శించారు. సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్న డ్రగ్స్‌పై రాష్ట్ర సర్కార్‌కు రాజీధోరణి ఎందుకని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబ సభ్యులతోసహా రేవ్ పార్టీలో పాల్గొన్న వారందరికీ డ్రగ్స్ పరీక్షలు నిర్వహించాలనీ, సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీసీ ఫుటేజీ సమాచారం ధ్వంసం కాకుండా చూడాలని కోరారు. ట్విట్టర్ టిల్లు నాచారంలో సొంత డ్రైవింగ్ స్టంట్‌లేంది? డ్రైవర్‌ను 20 కి.మీల దూరంలో ఉంచి సొంత డ్రైవింగ్ స్టంట్ ఎందుకు? అని ప్రశ్నించారు. ఆదివారం ఈ మేరకు బండి సంజరుకుమార్ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బడానేతలతో సహా రేవ్ పార్టీలో ఉన్నవాళ్లందరినీ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా డ్రగ్స్ సప్లరు చేస్తున్న కొందరు అందులో ఉన్నట్టు తెలిసిందన్నారు. హొంశాఖ సీఎం వద్దే ఉన్నా ఎందుకు సమగ్ర విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్‌తో ఉన్న దోస్తీ వల్లే ట్విట్టర్ టిల్లును వదిలేశారా? అని నిలదీశారు. డ్రగ్స్ రహిత రాష్ట్రమంటే కేటీఆర్ కుటుంబ సభ్యులను తప్పించడమేనా? అని ప్రశ్నించారు. ట్విట్టర్ టిల్లుకు,



ఆయన కుటుంబ సభ్యులకు మాత్రమే తెలంగాణలో డ్రగ్స్ తీసుకునే స్వేచ్ఛ నిచ్చారా?అని నిలదీశారు. అక్కడున్న టవర్ లొకేషన్స్ ను గుర్తించాలనీ, కేటీఆర్‌సహా ఆయన కుటుంబ సభ్యుల పాస్ పోర్టులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. వారిని తప్పించిన వాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, డ్రగ్స్, గొర్రెల స్కామ్‌ల మాదిరిగానే 'రేవ్ పార్టీ' కేసును నీరుగారు స్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర సర్కార్‌కు దమ్ముంటే రేవ్ పార్టీలో పాల్గొన్న 35 మంది పేర్లు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలంటూ పేదల ఇండ్లను కూలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి అనుమతుల్లేకుండా నిర్మించిన కేటీఆర్ ఫాంహౌస్‌ను ఎందుకు కూల్చడం లేదని ప్రశ్నించారు. జన్వాఢ ఫాంహౌస్‌లో దాచుకున్న ముఖ్యమైన ఫైళ్లన్నీ ఓ స్టార్ హొటల్ కు తరలించారని ఆరోపించారు.

# ఎన్ని కేసులు పెట్టినా కాంగ్రెస్‌పై పోరాటం ఆగదు

(మొదటి తరువాయి)

రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రైతు భరోసా, రుణమాఫీ, మూసీ సుందరీకణ, ఆరు గ్యారెంటీల అమలు, బంధువులకు అక్రమ కాంట్రాక్టులు కట్టబెట్టడం లాంటి అంశాలపై తమ పార్టీ నేతలు, కార్యకర్తలు చేస్తున్న పోరాటం తట్టుకోలేక తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసినా కేసీఆర్ నేర్పిన ఉద్యమ బాటలో నడుస్తామే తప్ప ఎవరికి తలవంచమని స్పష్టం చేశారు. తాము లేవనెత్తిన అంశాలపై సమాదానం చెప్పలేక కుటుంబ సభ్యులు, బంధువుల మీద కేసులు పెట్టి గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని



విమర్శించారు. "రాజ్ పాకాల ఉంటున్నది ఫామ్‌హౌస్ కాదు. ఆయన కట్టుకున్న సొంత ఇల్లు. గృహప్రవేశం చేసి బంధువులకు చిన్న దావత్ ఇచ్చారు. 70 ఏండ్ల వయసున్న వారి నుంచి రెండేండ్ల పసిపిల్లలున్నారు. అలాంటప్పుడు అది రేవ్ పార్టీ ఎలా అవుతుంది. ఉదయం అబ్కారీ శాఖ అధికారులు ఎలాంటి డ్రగ్స్ దొరక లేదని స్వయంగా చెప్పారు. 14 మందిలో ఒకరికి పాజిటివ్ వచ్చింది. ఆయన ఎక్కడ డ్రగ్ తీసుకున్నారో విచారణ చేయాల్సింది పోయి అందరికి అంటగట్టడం దుర్మార్గం. రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ సర్కార్ చౌకబారు చర్యలకు పాల్పడుతున్నది" అని కేటీఆర్ విమర్శించారు.

# రాష్ట్రంలో పాలన గాడి తప్పింది

(మొదటి తరువాయి)

అసలు డీపీఆర్ ఏది? ఎన్ని భూములను అమ్ముతారు? తదితర ప్రశ్నలకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పాలనకు ఏమీ తేడా లేదని తేలిపోయిందన్నారు. ఇటు ఉద్యోగులు, అటు పోలీసులు, మరోవైపు ప్రజలు, రైతులు, ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. పీఆర్సీ పై ప్రభుత్వానికి స్పష్టత లేదని విమర్శించారు. కానిస్టేబుళ్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఆరు గ్యారంటీల హామీ విషయంలో నవ్విపోదురుగాక నాకేంటి సిగ్గు అన్న తీరుగా వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితే బాగా లేదంటున్నారు.. మూసీకి లక్షన్నర కోట్ల రూపాయలు ఎక్కడ నుంచి తెస్తారని ప్రశ్నించారు. మూసీ విషయంలో నల్లగొండ ప్రజలను కాంగ్రెస్ నేతలు రెచ్చగొడుతున్నారని విమర్శించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేండ్లలో చేసిన దోపిడీ..కాంగ్రెస్ ప్రభుత్వ పది నెలల కాలంలో తారాస్థాయికి చేరుకున్నదని ఆరోపించారు. రియల్టర్లను కాంగ్రెస్ నేతలు వేధిస్తున్నారని విమర్శించారు. హరీశ్‌రావు, కేటీఆర్ నోటికొచ్చినట్టు మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు. కేటీఆర్ శిఖండి పాత్ర పోషిస్తున్నారని విమర్శించారు. రేవ్ పార్టీపైనా, రాష్ట్రంలో డ్రగ్స్ కేసులపైనా సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఫామ్‌హౌస్ ఫైల్స్ కేసీఆర్ కుట్ర అని పోలీసులే చెప్పారని తెలిపారు. గాంధీ స్మృతివనం అభివృద్ధి చేయడంపై తమకేం అభ్యంతరం లేదన్నారు. గాంధీ సామ్యవాద సిద్ధాంతాన్ని తాము కూడా నమ్ముతున్నామని చెప్పారు.

## ఆన్‌లైన్ స్కామ్‌లపై అవగాహన అవసరం

(మొదటి తరువాయి)

ఎదురైతే కాసేపు ఆగి, ఆలోచించి ఆ తరువాత చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు దర్యాప్తు సంస్థలు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పనిచేస్తున్నాయన్నారు. డిజిటల్ మోసాలకు సంబంధించిన వీడియోను ప్లే చేసిన ఆయన, ఏ దర్యాప్తు సంస్థలు ఫోన్లు, వీడియో కాల్స్ ద్వారా మిమ్మల్ని సంప్రదించవచ్చన్నారు. నేరగాళ్ల నుంచి కాల్స్ వస్తే 1930 నంబర్ లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ సాయంతో ఫిర్యాదు చేయాలన్నారు. యానిమేషన్, గేమింగ్ పరిశ్రమలపై ప్రశంసల జల్లు కురిపించారు. ఆత్మనిర్భర్ భారత్ ప్రతి రంగంలోనూ అద్భుతాలు సృష్టిస్తోందని అన్నారు. 'స్వయం సమృద్ధి అనేది కేవలం విధానం మాత్రమే కాదు. అది మన అభిరుచి. కొన్నేళ్ల క్రితం ఇండియాలో ఏదైనా క్లిష్టమైన సాంకేతికత అభివృద్ధి చెందుతుందని చెబితే ఎవరూ నమ్మేవారు కాదు. అపహాస్యం చేసేవారు. కానీ, ఇప్పుడు ప్రతి రంగంలోనూ అదుభతాలను చూసి ఆశ్చర్యపోతున్నారు. యువత మన సంస్కృతికి అద్దం పట్టే ఒరిజినల్ ఇండియన్ కంటెంట్ ను రూపొందిస్తోంది. అక్టోబర్ 28న 'వరల్డ్ యానిమేషన్ డే' జరుపుకోనున్నాం. ఇండియా గ్లోబల్ యానిమేషన్ పవర్ హౌస్‌గా మార్చేందుకు సంకల్పించాలి' అని మోడీ పిలుపునిచ్చారు.

## నవంబర్ 26న పార్లమెంట్ ప్రత్యేక భేటీ

(మొదటి తరువాయి)

హాల్లోనే ఉభయసభల సభ్యులు సమావేశమవు తారు. రాజ్యాంగానికి ఆమోదం లభించిన ప్పటి నుంచి ఇప్పటివరకు వివిధ ఆర్టికల్స్, చట్టాల్లో జరిగిన మార్పులు, చేర్పుల గురించిన విషయాలు ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది. కాగా గతంలో నవంబర్ 26న జాతీయ న్యాయ దినోత్సవంగా నిర్వహించే వారు. అయితే 2015లో అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకొని ఆ రోజును రాజ్యాంగ దినోత్సవంగా మార్చారు. వచ్చే నవంబర్ 26 నాటికి మన రాజ్యాంగం ఆమోదం పొంది సరిగ్గా 75 ఏండ్లు పూర్తవుతుంది. ఈ నేపథ్యంలో ఆ రోజున పార్లమెంట్ ఉభయసభలను ప్రత్యేకంగా సమావేశపర్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

## ఇరాన్‌పై దాడికి పలు దేశాల ఖండన

(మొదటి తరువాయి)

వహించాయి. ఫ్రాన్స్ వంటి దేశం స్పందించినా ఇజ్రాయిల్ దాడిని నేరుగా ఖండించలేదు. శనివారం వేకువ జామున ఇరాన్ రాజధాని టెహ్రాన్ నైరుతి ప్రాంతంపై ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడిని సౌదీ అరేబియా, యుఎఇ, కువైట్, ఖతార్, ఈజిప్టు, యెమెన్,మలేసియా, సిరియా, జోర్డాన్, లెబనాన్ తదితర దేశాలు తీవ్రంగా ఖండించాయి. సౌదీ అరేబియా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన చేస్తూ, ఇజ్రాయిల్ దాడి ఇరాన్ సార్వభౌమత్వాన్ని,అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని పేర్కొంది. ఇజ్రాయిల్ చర్యను ఇరాన్ సార్వభౌమత్వంపై దాడిగానే పరిగణించాలని ఖతార్ వ్యాఖ్యానించింది. ఇజ్రాయిల్ అంతర్జాతీయ చట్టాలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తోందని ఖతార్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ ప్రాంత భద్రత, సుస్థిరతను సవాల్ చేసే ఏ చర్యను అంగీకరించబోమని ఈజిప్టు స్పష్టం చేసింది. ఇరాన్‌పై దాడి చేయడం ద్వారా ఇజ్రాయిల్ ఈ ప్రాంతాన్ని పూర్తి స్థాయి యుద్ధంలోకి లాగుతున్నదని టర్కీ పేర్కొంది. ఇరు పక్షాలు సంయమనం పాటించాలని రష్యా కోరింది. జర్మనీ చాన్సలర్ ఒలాఫ్ షుల్జ్ పరిస్థితిని మరింత క్లిష్టతరం చేయకుండా చూడాలని ఇరాన్‌ను కోరారు. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ కూడా ఇదే విధంగా స్పందించారు. వివాదాన్ని నివారించడానికి ఇరు పక్షాలు ప్రయత్నించాలని ఫ్రాన్స్ హితవు పలికింది.

**ఇజ్రాయిల్‌కు బుద్ధి చెబుతాం: ఇరాన్**

ప్రతీకార దాడి చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఇజ్రాయిల్‌ను ఇదివరకే హెచ్చరించిన ఇరాన్ శనివారం నాటి దాడికి తగు రీతిలో సమాధానమిచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని పేర్కొంది. టెహ్రాన్ నైరుతి, పశ్చిమ ప్రాంతాల్లోని వైమానిక, సైనిక స్థావరాలపై ఇజ్రాయిల్ చేసిన దురాక్రమణ పూరిత దాడిని తమ దళాలు చాలా వరకు నిర్వీర్యం చేశాయని , దాడి ప్రభావం చాలా పరిమితమని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ ఆరాగ్చి తెలిపారు. తమ ప్రాదేశిక సమగ్రతను కాపాడుకు నేందుకు ఇరాన్ తీసుకునే చర్యలకు హద్దంటూ ఏమీ ఉండదని ఆయన అన్నారు.

# సంపాదకీయం

## వారి చరిత్ర 'తడిసె రక్తమున, కాకుంటే కన్నీళులతో

ఐరోపా సందర్శకులకు అనేక నగరాల్లో కథెడ్రల్స్, మ్యూజియంలతో పాటు తప్పకుండా చూడాల్సిన టూరిస్టు ఆకర్షణల్లో యూదులు నివసించిన కాలనీలు, వాళ్ళ ప్రార్థనా స్థలాలు, వారి స్మశానాలు ఉంటాయి. ముఖ్యంగా మధ్య యూరోప్ నగరాలయిన ప్రాగ్, బుడాపెస్ట్, వియెన్నా, జెర్మనీలోని పలు పట్టణాల్లో వాటిని సందర్శించటం అనేకమంది యూరోపియన్లకు, యూదులకు, ఇతర తెల్లజాతి ప్రజలకు దాదాపు ఒక పుణ్య కార్యం. ఐరోపా దేశాలు ప్రపంచవ్యాప్తంగా అనేక ఖండాల్లో జరిపిన లెక్కలేనన్ని హింసాకాండల్లో తాము యూదులపై జరిపిన నరమేధానికి చాలా ప్రత్యేక స్థానం ఇస్తారని వలస దేశాల నుండి వెళ్లే నల్లజాతి ప్రజలకి కొట్టొచ్చినట్లు అర్థమవుతుంది. వాటిని సందర్శించినప్పుడే పోలాండ్, ఆస్ట్రియా, హంగేరి, చెకోస్లోవేకియా లాంటి ఎన్నో దేశాలు తమ దగ్గరి యూదులను హిట్లర్‌కు అప్పగించి తమ చేతులకి మట్టి అంటకుండా అతని మారణహోమంలో తమ వంతు సహాయం చేశాయని, పారిశ్రామిక పద్ధతుల్లో నిర్వహించిన ఆ జాతి సంహారాన్ని సాధ్యమయినంత సులభతరం చేశాయని కూడా తెలుస్తుంది. కొంచెం లోతుకి వెళ్లి చూస్తే యూదుల పట్ల ద్వేషం అనేక శతాబ్దాలు యథేచ్ఛగా కొనసాగిందని మనకి అర్థమవుతుంది. హిట్లర్ పెద్ద ఎత్తున చేసాడు కాబట్టి ప్రపంచ చరిత్రలోకి ఎక్కింది తప్ప యూదులని వేధించటం అతడు కొత్తగా కనిపెట్టింది కాదని స్పష్టమవుతుంది. జర్మనీలోని తురింగియా రాష్ట్రంలో, బెర్లిన్‌కు సమీపంలో ఉన్న ఎర్ఫర్టు అనే చారిత్రక పట్టణంలో ఫెలోషిప్‌పై ఉండటానికొచ్చిన నాకు ఈ చరిత్ర గురించి ప్రత్యక్షంగా తెలుసుకోవటానికి ఒక అవకాశం లభించింది. నేనుండే హాస్టల్ పక్కనే ఆల్ట్ సినగాగ్ యూరోపులోనే ఇప్పటికీ నిలిచి ఉన్న అత్యంత పురాతన యూదుల ప్రార్థనా స్థలం. 11వ శతాబ్దంలో దీన్ని నిర్మించారు అంటే అంతకు ముందు నుండే ఇక్కడ యూదు సమూహం ఉండేదని అర్థమవుతుంది. ఈ పట్టణం, మధ్య ఐరోపాలో మత పరంగా, వ్యాపార పరంగా ప్రాముఖ్యత కలిగి, స్వతంత్ర ప్రతిపత్తితో ఏ రాజ్యంలో భాగం కాకుండా ఉండేది కాబట్టి ఐరోపాలో అనేక కట్టుబాట్ల మధ్య బ్రతికిన యూదుల సమూహం తమ జీవనం కోసం ఇక్కడ స్థిరపడ్డానికి చాలాసార్లు ప్రయత్నించారు. జర్మనీ లోని మొదటి విశ్వవిద్యాలయం 1300ల్లో ఈ పట్టణంలోనే ఏర్పాటయింది. ప్రధానంగా వివిధ చర్చిలలో సభ్యులయిన మగ విద్యార్థులు ఆ విశ్వవిద్యాలయంలో చదువుకునేవాళ్ళు. ప్రొటెస్టెంట్ సంస్కర్త మార్టిన్ లూథర్ ఇక్కడే చదివి చాలా కాలం ఈ పట్టణంలోనే నివసించారు. వివిధ చర్చిల్లో ఆయన ప్రబోధాలు చేసేవాడు. ఎర్ఫర్టు ప్రొటెస్టెంట్ సంస్కరణలో భాగమై క్రైస్తవ మత ప్రజాస్వామ్యీకరణ జరిగిన పట్టణాల్లో బహుశా ఒకటని చెప్పుకోవచ్చు. మిగతా నగరాలతో పోలిస్తే ఇక్కడి యూదు సమూహం పెద్దదిగా ఉండేది. కొంత తక్కువ కట్టుబాట్లతో బ్రతికిందని అంటారు. వారి అవసరం పట్టణ వాసులకి ఉండటంతో కొన్నిసార్లు వారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించి ఇక్కడ ఉండేలా చేశారు. అయితే ప్రత్యేకంగా కేటాయించిన స్థలంలోనే వాళ్ళు బ్రతకాలి. మిగతా చోట్ల కంటే భిన్నంగా ఇక్కడ నగరం మధ్యలో కొంత ప్రాంతాన్ని వీరికి కేటాయించారు. పరిశోధకులు కూడగట్టిన వివరాల ప్రకారం ఆ స్థలం చిన్నది. క్రైస్తవుల ఇళ్లతో పోలిస్తే యూదుల ఇళ్ళు చిన్నవిగా ఉండేవి. వాళ్ళు నగరంలో ఏ చేతి పని గిల్డ్‌ల్లో భాగం అవ్వటం నిషేధం. కేవలం అప్పులివ్వటం, ఫైనాన్స్ చేసుకోవటానికి మాత్రమే వారికి పర్మిషన్ వుండేది. అనేకసార్లు వాళ్ళని ప్రత్యేక బ్యాడ్జి పెట్టుకోవాలనే నిబంధన తెచ్చారు. యూదులపై ప్రత్యేక పన్నులు ఉండేవి. అప్పుడప్పుడు కొన్ని పనులు చేసుకునే వెసులుబాటు ఇచ్చేవాళ్ళు. ఇక్కడ ముద్రణ, మాంసం కోసి అమ్ముకోవటం, బేకర్లుగా కొంత మంది యూదులు పనిచేసుకుని సంపాదించుకోవచ్చని పర్మిట్ ఇచ్చారు. తమ మత ఆచారాల ప్రకారం ఒక జంతువు నుండి కోషెర్ మాంసం కోసుకున్న తర్వాత మిగిలిన మాంసాన్ని ప్రత్యేక స్థలాల్లో మాత్రమే అమ్మాలి. ఎర్ఫర్ట్‌లో వాళ్లకి కేటాయించిన ఒక చిన్న గల్లీని పరిశోధకులు గుర్తించారు. అయితే క్రైస్తవులు వాళ్ళని యూదులని గుర్తించే విధంగా ప్రత్యేక టోపీలు పెట్టుకుని ఆ మాంసం అమ్ముకోవాలనే నిబంధన ఉండింది. ఎప్పుడు ఎవరు తరుముతారో తెలియక తమ దగ్గరున్న ధనాన్ని భూమిలో దాచి పెట్టుకుంటే, అది ఈ మధ్యనే బయటపడింది. అనేక అందమైన ఆభరణాలు, వందలాది వెండి ఫ్రెంచి నాణాలు సినగాగ్‌లో భద్రపరిచిన ఈ ఎర్ఫర్టు నిధిలో భాగం. వివిధ నిబంధనలు, వివక్షలు, కట్టుబాట్లతో పాటు యూదులను మూడుసార్లు ఇక్కడి నుండి వెళ్లగొట్టడం జరిగింది. 1221లో మొదటిసారి ఒక క్రైస్తవుణ్ణి చంపి రక్తం తాగారనే నెపంతో క్రూసేడర్లు దాడుల్లో 22 మంది చనిపోయారు. యూదు మతాన్ని వదిలి క్రైస్తవాన్ని తీసుకోవాలని తెచ్చిన ఒత్తిడిని తట్టుకోలేక కొంతమంది తమని తామే చంపుకున్నారు. 1349లో ప్లేగు వ్యాధి భయాలు ప్రబలిన సమయంలో యూదులే బావుల్లో విషం కలిపారని దానివల్లే ప్లేగు వ్యాధి ప్రబలుతోందని దాడి చేసినప్పుడు దాదాపు 900 మంది హతమయ్యారు. కొంత మంది సినగాగ్‌లో పోరాడుతూ చనిపోతే, మరికొంత మంది ఆత్మాహుతి చేసుకుని చనిపోయారు. 1450ల్లో ప్రొటెస్టెంట్ సంస్కరణ ఉద్యమం, దానికి వ్యతిరేక ఉద్యమం వల్ల యూదులపై వివక్ష, పన్నులు తీవ్రం చెయ్యటంతో పాటు, వారికి ఉండే ప్రత్యేక రక్షణని వెనక్కి తీసుకోవటంతో ఇక్కడి నుండి మళ్ళా అందరూ తూర్పు ఐరోపాకి, లేకుంటే గ్రామీణ ప్రాంతాలకి పారిపోయారు. మళ్ళా 300 ఏళ్ల తర్వాత 1800ల మొదట్లో, ఫ్రాన్సు ఈ నగరాన్ని ఆక్రమించుకున్నప్పుడు మాత్రమే తిరిగొచ్చారు. 1800 చివర్లో వాళ్లకి కొన్ని హక్కులు లభించాయి. అయితే హిట్లర్ అధికారంలోకి వచ్చిన తర్వాత 1938లో ప్రార్థనా మందిరాన్ని ధ్వంసం చేసి దాన్ని ఒక సామాన్ల కొట్టుగా మార్చారు. 1940ల్లో తురింగియాలోని అన్ని ప్రాంతాల యూదులతో పాటు ఎర్ఫర్ట్ నుంచి కూడా 500 మంది యూదులను మృత్యు శిబిరాలకు పంపించారు. క్రైస్తవులు ఎన్ని దాడులు చేసి ఎంత మంది యూదులను చంపినా సరే, వాళ్లకి ఏ శిక్షలు పడలేదు. ఇక్కడే కాదు, ఎక్కడా పడినట్లు దాఖలా లేదు. వారు యూదులకు బాకీలు ఉన్న అప్పులు అన్నీ మాఫీ చేసేవాళ్ళు. ఇరుగు పొరుగువాళ్ళు పారిపోయిన యూదుల ఇళ్ళూ, సామాన్లూ నాశనం చేసింది చెయ్యగా, మిగిలింది దోచుకునేవాళ్ళు. అలా ఈ పురాతన ప్రార్థనా స్థలం దూలాలు, ముక్కలు కూడా ఎర్ఫర్ట్‌లోని ఇళ్లల్లో కనిపించాయి. అయితే, ఈ శతాబ్దాల హింసకి 1945లో హిట్లర్ చనిపోయిన తర్వాత మొదటిసారి విరామం లభించింది.

# అనాగరికాఘోరము

ఎవరిపిచ్చి వారికానందము అని సమాధానపడటానికి లేదు. సభ్యసమాజంలో దాని ప్రభావం ఇతరుల మీద, సంఘం మీద పడుతు న్నపుడు, నాగరిక విలువలు, జీవనంపై సవాళ్లు విసురుతున్నపుడు కలుగజేసుకోవడం అత్యంతావశ్యకం. అనేక వేల సంవత్సరాల పరిణామ క్రమంలో మానవ నాగరికత ఈ దశకు చేరుకున్నది. సభ్యత, మర్యాద, ప్రజాస్వామిక విలువలు, శాస్త్రీయ ఆలోచన మొదలైనవన్నీ మానవుడు సమకూర్చుకున్న సామూహిక అభివృద్ధి. సమాజ పరిణామ క్రమంలో ఆరంభమైన మత ఆచారాలు కూడా పరిణామం చెందుతూ వస్తున్నాయి. శాస్త్రీయత అందించిన ఆలోచనలతో సమాజం ఒక్కొక్క అడుగు ముందుకువేస్తూ ప్రస్థానం సాగుతున్నది. రెండోవైపు విశ్వాసాల పేరుతో మూఢత్వమూ, అశాస్త్రీయతా కొనసాగుతున్నది. శాస్త్రీయ భావాలే మానవ పురోగతికి, అభివృద్ధికి సౌకర్యవంతమైన జీవనానికి దోహదం చేస్తున్నవి. సామాజిక అసమానతల కారణంగా పరిష్కరించు కోలేని సమస్యలు చుట్టుముట్టినపుడు పురుడుపోసుకునే విశ్వాసాలు, మూఢవిశ్వాసాలుగా పరిణామం చెందుతూ వస్తున్నాయి. అవి మరింత ఘోరంగా, అసభ్యంగానూ మన ముందుకు రావటం నేడు చూస్తున్నాము. శివుని ఉపాసకులముగా చెప్పుకునే ఈ అఘోరీ ఘోర వ్యవహారం తెలుగు సోషల్‌మీడియాలో చాలా అశ్లీలంగా, భయంకరంగా చర్చలోకి వచ్చింది. అంతేకాదు ఆ అఘోరీతోని ఛానెళ్లు, యూట్యూబు ఛానెళ్లు, అనేకానేక కోణాల్లో ఇంటర్వ్యూలు చేసి ప్రజలకు ఇంతవరకు లేని జ్ఞానాన్ని పంచటానికి తెగ ఆతృతపడిపోతున్నాయి. మంచిర్యాలకు చెందిన లింగమార్పిడి చేసుకున్న ఒక అమ్మాయి తాను ఏడో ఏటనే అఘోరీగా మారానని చెప్పుకుంటున్నది. కాశీ నుండి ఇటీవల ముత్యా లమ్మ గుడి అలజడి జరుగుతున్న సందర్భంలోనే తెలంగాణ వీధుల్లోకి వచ్చింది. భయంకరంగా జడలు కట్టిన జుట్టుతో,



ఒంటినిండా బూడిద పూసుకుని, దిగంబరంగా, కపాలాన్ని పట్టుకుని వీధులగుండా ఇష్టా రాజ్యాంగా తిరుగుతోంది. తాను నాగసాధు అఘోరీనని, శివవిష్ణు, బ్రహ్మనామం కల కాళీ ఉపాసకురాలుననీ ప్రకటిస్తోంది. అంతేకాదు, లోక కల్యాణం కోసం, సనాతధర్మ పరిరక్షణ కోసం, మరీ ముఖ్యంగా హిందూ ధర్మరక్షణ కోసం వచ్చానని చెప్పుకుంటోంది. హిందూ మతంలోగానీ, ధర్మంలోగానీ అఘోరీల అవతారాలున్నాయా? కపాలాలు పట్టుకుని దిగంబరంగా తిరగటాన్ని మన చట్టాలు, పోలీసు వ్యవస్థ ఎందుకు ఉపేక్షిస్తున్నట్టు! నేను తెలంగాణకు వచ్చాక కూడా శ్మశానవాటికలో శవాలను తిన్నానని చెబుతుంటే ఎవ్వరూ ఒక్క ప్రశ్నా సంధించరు! ఏ చట్టమూ వీరికి వర్తించదా? దయ్యాలున్నాయని, క్షుద్ర శక్తులున్నాయని, తాంత్రికశక్తుల తోనే మేము అన్నీ తెలుసుకోగలమనీ, లక్షలాది మందిని అఘోరులుగా మార్చటమే మాపని అని బహిరంగంగా ప్రకటిస్తూ తిరుగుతున్న ఈ నగ అఘోరీ తెలంగాణ నేలపైన మూఢత్వాన్ని నింపుతుంటే దానికి మీడియా కూడా ప్రచారాన్ని కలిగించడం మన దౌర్భాగ్యంగా భావించాలి. పోలీసులు ఏమి చేస్తున్నట్టు!హిందూమతమూ దీనికి అనుమతిస్తే, సమ్మతిస్తే, ఇక అనాగరికులంగా మిగలక తప్పదు.

శివం, శవం ఒకటిగానే భావించే ఈ అఘోరీలు ప్రేమకు, ద్వేషానికీ అతీతులని చెబుతారు, కామక్రోధాలను దహనం చేసి శివతత్వాన్ని ప్రచారం చేస్తారని, ప్రకృతితత్వాన్ని బోధిస్తారని చెబుతుంటారు. నిరాడంబరంగా జీవిస్తారని అంటారు. కానీ మన అఘోరీకి విలాస వంతమైన కారు ప్రయాణం. అందులో ఎముకలు, పుర్రెలు. అంతేకాదు ఐఫోను సౌకర్యం, కెన్లే నీరు, సదుపాయాలను సమకూర్చే శిష్యగణం, సకల భోగాలు. కాశీ, ఉజ్జయిని మొదలైన ప్రాం తాలలో, హిమాల యాల్లో కుంభమేళాలు, పుష్కరాలు జరిగే సందర్భాలలో, శ్మశానాల వద్ద కనపడే అఘోరీలు, ఇప్పుడు జన జీవనంలోకి, ప్రచారాల కోసమూ వస్తున్నారు. నోటికి వచ్చినట్టు మట్లాడుతున్నాడు. ఇదొక మానసిక రుగ్మత. మానవాతీత శక్తులను, సాధన, తపస్సుతో సాధించవచ్చనే మూఢ విశ్వాసం. మూర?విశ్వాసం

జీవితలక్ష్య సాధనలో ఓడిపోయినవారు, అనేక ఒత్తిడులను భరించలేని, ఎదుర్కోలేని బలహీన మనస్కులు, అజ్ఞానం కొట్టుమిట్టాడే మూఢుల సమూహం ఇది. జీవితపు కర్తవ్యాల నుండి పారిపోయిన పిరికివారి చేష్టలివి. అయినా ఇప్పటికీ మన జనం వారికి అతీత శక్తులు న్నాయని, దైవ సమానులనీ దండాలు పెట్టడం చూస్తే, సాంస్కృతికంగా ఎంత వెనకబడి ఉన్నామో అర్థమవుతుంది. అందుకే, 'ఎప్పుడైతే ఒక మనిషి భ్రాంతికి గురయ్యాడో అతన్ని పిచ్చివాడు అని అంటారు. అయితే అదే భ్రాంతికి అనేకమంది గురయితే, అదే మతం అవుతుంది' అని ప్రసిద్ధ జీవశాస్త్రవేత్త రిచర్డ్ డాకిన్స్ అంటారు.

# కొత్త సిజెఐ ఆగమన వేళ సవాళ్లలో న్యాయ వ్యవస్థ

భారత దేశ నూతన ప్రధాన న్యాయమూర్తి (సి.జె.ఐ)గా జస్టిస్ సంజీవ్ ఖన్నాను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. సి.జె.ఐ డి.జె. చంద్రచూడ్ నవంబరు 10వ తేదీన దిగిపోనుండగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆ మరుసటి రోజు బాధ్యతలు స్వీకరిస్తారు. ఆరు మాసాలు పదవిలో వుండి 2025 మే 13న రిటైర్ అవుతారు. సుప్రీంకోర్టుకు న్యాయమూర్తుల నియామకాలు, ప్రధాన న్యాయమూర్తి ఎంపికలు నిరంతర ప్రక్రియే అయినా ఎప్పటికప్పుడు కొత్త కోణాలు, విమర్శలు, ఆరోపణలు, అంచనాలు సాగుతుంటాయి. రాజ్యాంగ రక్షణ కీలక కర్తవ్యంగా మారిన ప్రస్తుత సందర్భంలో సుప్రీం కోర్టు పాత్ర న్యాయమూర్తుల నేపథ్యం కూడా కీలకంగా తయారైంది. 2024 ఎన్నికల్లో బిజెపి స్వంతంగా మెజార్టీ తెచ్చుకోలేకపోవడానికి రాజ్యాంగంపై దాడి ఒక కారణమనేది నిస్సందేహం. సంపూర్ణమైన ఆధికృత లేదంటే అంతకు మించిన సంఖ్యాబలం కలిగిన ఏకపార్టీ ప్రభుత్వాలున్నప్పుడు న్యాయ వ్యవస్థ ఒకింత ఆలోచించి అడుగు వేస్తుందనేది ఇన్నేళ్ల అనుభవం. నిబద్ధ న్యాయ వ్యవస్థ గురించి కూడా ఎమర్జన్సీలో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ మాట్లాడేవారు. అనేక కోణాల్లో అత్యవసర పరిస్థితిని మించిన మోడీ పాలనలోనూ అదే పరిస్థితి చాలాసార్లు ప్రత్యక్షమైంది. మాజీ న్యాయమంత్రి కీర్తిశేషులు అరుణ్ జైట్లీ విస్తృత ప్రజా మద్దతుగల ప్రభుత్వాలను న్యాయస్థానాలు ఆదేశించడం ఏమిటని ఒక దశలో ప్రశ్నించారు కూడా. ఉప రాష్ట్రపతి జగదీప్ ధంకర్ రోజూ అదే చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాలలోనూ వేర్వేరు ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు తమ తమ అనుకూలతలను బట్టి కోర్టులపై వ్యాఖ్యలు చేయడం తెలిసిన విషయమే. మోడీ హయాంలో రాఫెల్ కుంభకోణం వంటివి కూడా కోర్టులలో తేలిపోయాయి. అయోధ్య తీర్పు, శబరిమల వివాదం, 370 అధికరణం కాశ్మీర్ స్వతంత్ర ప్రతిపత్తి, పౌరసత్వ సవరణ చట్టం, ఇ.వి.ఎం లు, ఎన్నికల బాండ్లు ఇంకా అనేక అంశాల్లో అత్యున్నత న్యాయస్థానం తీరు అసంతృప్తి మిగిల్చింది. రాజకీయ నేతలు, మీడియా ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, ఆఖరుకు ముఖ్యమంత్రుల వంటి వారిపై కేసులలోనూ కోర్టులు భిన్న ప్రమాణాలు పాటించడం ప్రశ్నార్థకమైంది. మాజీ సి.జె.ఐ లు, ఇతర న్యాయమూర్తులు కూడా విమర్శలను బేఖాతరు చేసి పదవులలో పునరావాసం పొందారు. బలమైన కార్యనిర్వాహక వర్గం (ఎగ్జిక్యూటివ్) వుంటే న్యాయ వ్యవస్థ గట్టి వైఖరి తీసుకోవడానికి కాస్త తటపటాయిస్తుందని సుప్రీం



కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సంజరు కిషన్ కౌల్ అన్నారు.

### చంద్రచూడ్ టు సంజీవ్ ఖన్నా

గత కొన్నేళ్లలోనూ అత్యధిక కాలం దాదాపు రెండేళ్లు పదవిలో వుంటున్న సిజెఐగా చంద్రచూడ్ హయాంలో ఎన్నికల బాండ్లపై వెలువడిన తీర్పు ప్రత్యేకించి చెప్పుకోదగింది. ఎస్.సి వర్గీకరణ, పారిశ్రామిక ఆల్కహాల్‌పై పన్ను, గనులపై రాష్ట్రాల పన్ను హక్కు వంటి విషయాల్లో చివరి ఘట్టంలో తీర్పులిచ్చిన చంద్రచూడ్ ముందు ఇంకా రెండు మూడు కీలక కేసులున్నాయి. ఏమైనా స్వలింగ వివాహాల వంటి సామాజికాంశాల్లో సంచలన తీర్పులకు ఆధ్వర్యం వహించినా రాజకీయ రాజ్యాంగ అంశాల్లో మిశ్రమ వ్యాఖ్యలే మూట కట్టుకున్నారు. ప్రత్యక్ష ప్రసారాలు విస్తృతం చేయడం, సుప్రీం కోర్టులో డిజిటల్ సదుపాయాలతో వార్ రూం ఏర్పాటు చేయడం సి.జె.ఐ చంద్రచూడ్ విజయాలుగా ప్రచారమవుతున్నాయి. హైకోర్టు న్యాయమూర్తుల తీరును తప్పు పట్టడం, సుప్రీం కోర్టులో పలుసార్లు అడ్వకేట్ల తీరుపై ఆగ్రహించడం కూడా చూశాం. సంచలనం సృష్టించిన తిరుపతి లడ్డూ కేసు ధర్మాసనంలో ఆయన లేరుగానీ కోర్టు ముఖ్యమంత్రిపై విమర్శలు చేయడం ఈ కాలంలో జరిగిందే. మరీ ముఖ్యంగా అయోధ్య రామ మందిరానికి అధికారికంగా కాషాయ వస్త్రాల్లో వెళ్లి అదేపనిగా పొగిడి రావడం, తాజాగా వినాయక చవితి వేడుకలకు ప్రధాని మోడీని ఆహ్వానించడం ఆయనను విమర్శలకు గురి చేసింది. మళ్లీ ఇటీవల అయోధ్య తీర్పుకు ముందు దైవ సన్నిధిలో కూర్చున్నట్టు చెప్పడం కూడా వార్తలకూ వ్యాఖ్యలకు కారణమైంది. ఏమైనా తనపైన చరిత్ర ఎలాటి తీర్పునిస్తుందో తెలియదని సి.జె.ఐ భూటాన్ పర్యటనలో స్వయంగా సందేహం వెలిబుచ్చడం విశేషం. తన స్థానంలో నూతన సి.జె.ఐ గా సంజీవ్ ఖన్నా పేరు సిఫార్సు చేయడానికి కూడా ఆయన రెండు మూడు రోజులు అధిక సమయం తీసుకున్నట్టు ఈలోగా కొలీజియంలో కొన్ని నియామకాల సిఫార్సులను ఆమోదింప చేసుకోవడానికి ప్రయత్నాలు చేశారని కూడా కథనాలు వచ్చాయి. జస్టిస్ సంజీవ్ ఖన్నా తొలుత ఢిల్లీ తీస్ హజారీ కోర్టులలో వివిధ రకాల ప్రభుత్వ న్యాయవాదిగా బాధ్యతలు నిర్వహించారు. 2019 జనవరిలో ఢిల్లీ హైకోర్టు నుంచి నేరుగా సుప్రీం కోర్టుకు నియామకం పొందిన ఆయన చాలా మంది సీనియర్లను అధిగమించి అత్యున్నత కోర్టుకు వచ్చారు. ఈ తరహాలో సుప్రీం కోర్టు న్యాయమూర్తులైన వారు పది మంది కూడా వుండరని చెబుతున్నారు. ఢిల్లీ హైకోర్టులో ప్రదీప్ నంద్ర జోగ్, రాజేంద్ర మీనన్‌లు ఖన్నా కన్నా సీనియర్లు. అయినా వారిని కాదని ఖన్నాను ఎంపిక చేయడంలో ఒక కారణం వుందని న్యాయ వర్గాలు విమర్శ చేశాయి. సీనియార్టీ ప్రకారం సి.జె.ఐ ల సిఫార్సు జరుగుతుంది గనక ఆయన ఆరు నెలలకు మించి వుండరు. అదే వారిని నియమిస్తే కేంద్రం అనుకున్న ప్రకారం తదుపరి సి.జె.ఐ ల నియామకం కుదరదు. ఇప్పుడు సి.జె.ఐ గా సంజీవ్ ఖన్నా 2025 మే 13న పదవీ విరమణ చేస్తే తర్వాత జస్టిస్ గవారు ఆ స్థానంలోకి వచ్చి మరో ఆరు నెలలు వుంటారు. ఆపైన జస్టిస్ సూర్యకాంత్ సి.జె.ఐ కావడమే గాక 15 నెలలు వుంటారు. ఈ సమయం కీలకమైందని కేంద్రం భావిస్తున్నట్టు సమాచారం.

### వివాదాస్పద న్యాయమూర్తులు

జస్టిస్ చలమేశ్వర్ తదితరులు సంచలనంగా మీడియాతో మాట్లాడినప్పుడు న్యాయ వ్యవస్థలో వస్తున్న పరిణామాలపై తీవ్ర వ్యాఖ్యలే చేశారు. ప్రమాణాలు పడిపోవడం, సీనియారిటీ పాటించకపోవడం వంటి అనేక ఉదాహరణలు ఇచ్చారు. ఆ సమయంలో సి.జె.ఐ గా వున్న దీపక్ మిశ్రా సీల్డ్ కవర్ సంస్కృతికి పేరుగాంచారు. కేంద్రానికి సంబంధించిన ప్రతి కేసులోనూ సీల్డు కవర్‌లో సమాచారం అడగడం, ఏదో విధంగా తీర్పు చెప్పి ముగించడం అప్పట్లో పరిపాటిగా వుండేది. అరుణాచల్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కలిఖో పుల్ ఆత్మహత్య సందర్భంగా ఆరోపణలు ఎదుర్కొన్న జస్టిస్ ఖేర్‌పై వచ్చిన పిటిషన్‌ను సీనియర్లను కాదని జూనియర్ జడ్జికి అప్పగించడం, అలాగే అమిత్‌షా పై ఆరోపణలు విచారించిన జస్టిస్ లోయా మృతిపై కేసును తగు ప్రాధాన్యతతో విచారించకపోవడం వారి ఆగ్రహానికి తక్షణ కారణమైంది.

## రాశి సీడ్స్ కంపెనీవిత్తనాలతో రైతన్నలకు సిరులు

-వరంగల్ టెరిటరీ మేనేజర్ రాజిరెడ్డి.



ప్రజా స్వేచ్ఛ నర్సంపేట ఆర్సీ

దుగ్గొండి మండలము తొగర్రాయి గ్రామంలో రైతు హన్మకొండ అశోక్ భూమిలో రాసి సీడ్స్ రాసి షిఫ్ట్ అనే పత్తి రకం పైన పత్తి ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు.దీనికి చుట్టుపక్కల గ్రామాల నుండి 150మంది రైతులు పాల్గొన్నారు.ముఖ్యఅతిథిగా రాసి సీడ్స్ వరంగల్ టెరిటరీ మేనేజర్ రాజి రెడ్డి మాట్లాడుతూ రాసి సీడ్స్ లో రాశి షిఫ్ట్ అనే పత్తి రకం త్వరగా కాపుకు వస్తుంది. ఎల్లప్పుడూ పచ్చగా ఉంటుంది.ఈ పత్తికి ఆకు వెనుక భాగాన నుగా ఉండి రసం పిలిచే పురుగులను సమర్ధవంతంగా తట్టుకుంటుంది.కాయ సైజు పెద్దగా ఉండి పత్తి తీయడం చాలా సులువుగా ఉంటుంది. ఈ పత్తిలో గింజ శాతం ఎక్కువ ఉండి రైతుకు తూకం ఎక్కువగా వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఫీల్డ్ ఆఫీసర్ రవి,నర్సంపేట వెంకటేశ్వర ఏజెన్సీస్ డిస్ట్రిబ్యూటర్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వరం ఉండి లెక్కింపు

ప్రజాస్వేచ్ఛఅచ్చంపేట అక్టోబర్



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం శ్రీశైలం ఉత్తర ద్వారం శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం ఆలయం ఉండి లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు హుండీ లెక్కింపు ఆరు నెలల 23 రోజులకు 9, లక్షల 90 వేల285 రూపాయలు ఆదాయం వచ్చినట్టు. ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి. తెలిపారు ఆలయ కమిటీ సభ్యులు వాడకట్టు వినోద్. పవన్. ఆలయ ఈవో శ్రీనివాసరావు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# బిసి కమీషన్ కు విజ్ఞప్తి చేయండి

ప్రజా స్వేచ్ఛ

అక్టోబర్ 28 నుండి 13 నవంబర్ వరకు 17 రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన చేస్తున్న సందర్భాన్ని సద్వినియోగం చేసుకొని ఆయా జిల్లాల నాయకులు బీసీలకు కావలసిన వివిధ అంశాలపై విజ్ఞప్తులను సమర్పించండి.

ఈ క్రింది తేదీలలో ఆయా జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో బీసీ కమీషన్ చైర్మన్ మరియు సభ్యులకు విజ్ఞప్తులు సమర్పించవలసి ఉంటుంది

28 అక్టోబర్ ఆదిలాబాద్ 29 అక్టోబర్ నిజామాబాద్ 30 అక్టోబర్ సంగారెడ్డి 1 నవంబర్ కరీంనగర్

2 నవంబర్ వరంగల్ 4 నవంబర్ వరంగల్ 5 నవంబర్ ఖమ్మం 7 నవంబర్ రంగారెడ్డి 8 నవంబర్ మహబూబ్నగర్ 11 నవంబర్ హైదరాబాద్ 12, 13 నవంబర్ కమీషన్ కార్యాలయంలో బీసీ చైర్మన్ మరియు కమిషన్ సభ్యులు అందుబాటులో ఉంటారు. కులగనన, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, చట్ట సభల్లో రిజర్వేషన్లు, మహిళా రిజర్వేషన్లు, పారిశ్రామిక రంగంలో సబ్సిడీలు భూముల కేటాయింపులు, విద్యా ఉద్యోగ ఉపాధి రంగంలో బీసీల జనాభా దామాషా రిజర్వేషన్లు, బీసీ సబ్ ప్లాన్, బడ్జెట్లో వాటా, వివిధ కులవృత్తుల వారికి/ సేవా కులాల వారికి ప్రత్యేక సబ్సిడీ పథకాలు మరియు బీసీ కులాల ఉత్పత్తిలకు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి ప్రత్యేకమైన సెజ్ లు, బీసీ కులాల వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం వంటి అంశాలతో పాటు కులాల వారీగా సమస్యలు పరిష్కారాలు పేర్కొంటూ విజ్ఞప్తులు సమర్పించగలరు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**డిమాండ్లు.**

1. స్థానిక సంస్థల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలి. ఇప్పుడున్న 23 శాతం రిజర్వేషన్ బీసీ జనాభాకు ఏమాత్రం సరిపోదు.
2. వార్షిక బడ్జెట్లలో ప్రతి వార్షిక సంవత్సరం 50% బడ్జెట్ బీసీలకు కేటాయించాలి
3. చట్టసభల్లో పార్లమెంటు అసెంబ్లీలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి
4. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలి. ఐదు శాతం జనాభాలేని వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం వలన బీసీలు అత్యధికంగా నష్టపోతున్నారు కావున ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను పునః పరిశీలించాలి.
5. టి జి పి ఎస్ ఎస్ సి 29 జీవోను రద్దు చేయాలి
6. మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు 50% సబ్ కోటా కేటాయించాలి
7. మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాసెస్ వారిని సబ్ క్యాటగిరీ చేసి వారి జీవన ప్రమాణాల పెంపొందించేందుకు తగు చర్యలు తీసుకోవాలి.
8. పారిశ్రామిక పాలసీలలో అన్ని అంశాల్లో ఇన్పుట్ సబ్సిడీ, ప్లాట్ల కేటాయింపులలో కనీసం 50% కేటాయించాలి. బీసీ మహిళలకు 50 శాతం కేటాయించాలి
9. బీసీ కులవృత్తుల ఆధునికరణకు, ఇతర రంగాలలో బీసీల ఆర్థిక ఎదుగుదలకు బీసీలకు ప్రత్యేక సబ్ ప్లాన్ కేటాయించాలి
10. సంచర జాతులకు, మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాసెస్ (ఎంబీసీ)లకు ప్రత్యేకముగా రిజర్వేషన్లు వారి జనాభా నిష్పత్తిలో వర్గీకరించి అమలు చేయాలి.
11. బీసీ సంక్షేమ పథకాలలో, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులలో 50% కేటాయించాలి
12. గురుకుల అడ్మిషన్లలో ఇతర రెసిడెన్షియల్ పాఠశాల అడ్మిషన్లలో 50% కేటాయించాలి
13. అన్ని జిల్లాలలో బీసీలకు స్టడీ సెంటర్లు ఏర్పాటు చేయాలి. కోచింగ్, ఉచిత రెసిడెన్షియల్ వసతి కల్పించాలి.
14. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు స్కాలర్షిప్లు పెంచాలి, పూర్తి రియంబర్స్మెంట్ చెల్లించాలి. మరియు పాత బకాయిలను తక్షణమే విడుదల చేయాలి. వసతి గృహాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి, సొంత భవనాలు నిర్మించాలి.
15. కామారెడ్డి డిక్లరేషన్ లో పొందుపరిచిన విధంగా బీసీలకు కాంట్రాక్టులలో 42% వాటా కల్పించాలి.
16. కులవృత్తుల/ చేతివృత్తుల ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి ప్రతి మండల, జిల్లా కేంద్రాల్లో రాష్ట్ర రాజధానిలో ప్రత్యేక షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణం చేసి వస్తులను అమ్ముకునే సౌకర్యం కల్పించాలి. కన్వీనర్ బిసి ఇంటలెక్చువల్ ఫోరం

## కొమురవెల్లి శ్రీ మల్లికార్జునస్వామి వారి దేవస్థానాన్ని మంత్రి కొండా సురేఖ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.





ప్రజా స్వేచ్ఛ

చేర్యాలలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జునస్వామి వారి దేవస్థానాన్ని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దేవాలయ సాంప్రదాయం ప్రకారం ఒగ్గు పూజారులు, వేదపండితులు మంత్రిగారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంత్రి సురేఖ గారు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మంత్రి ఆలయ అర్చకులు మంత్రి గారికి స్వామివారి తీర్థప్రసాదాలను అందించి, వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు మంత్రిగారికి స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం మంత్రి సురేఖ ఆలయ సిబ్బందితో కలిసి దేవాలయాన్ని, పరిసరాలను పరిశీలించారు. ఆ తర్వాత తమ మనవడి పుట్టు వెంట్రుకలను స్వామివారికి సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, తమ కుటుంబ ఇలవేల్పు అయిన కొమురవెల్లి మల్లన్నను ప్రతి యేడు దర్శించుకుంటామని తెలిపారు. ఆనవాయితీగా తమ మనవడి పుట్టు వెంట్రుకలు సమర్పించేందుకు కొమురవెల్లి దేవస్థానానికి వచ్చినట్లు మంత్రి తెలిపారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

కొమురవెల్లి ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం వుందని మంత్రి అన్నారు. ఈ దిశగా డిపిఆర్ లు ప్రిపేర్ చేసి, ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి సురేఖ తెలిపారు. డిసెంబర్ లో స్వామివారి కళ్యాణమున్న నేపథ్యంలో కళ్యాణం అనంతరం అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తామని మంత్రి సురేఖ ప్రకటించారు. పెండింగ్ పనులు పూర్తికి చర్యలు చేపట్టేలా అధికారులతో చర్చిస్తానని మంత్రి స్పష్టం చేశారు. గొల్ల కురుమలకు ఆరాధ్య దైవమైన కొమురవెల్లి మల్లన్న ఆలయాన్ని యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం స్థాయిలో గొప్పగా అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన భూసమీకరణ సంబంధిత అంశాల పై సమీక్షించిన అనంతరం దేవాలయాభివృద్ధికి తీసుకోవాల్సిన తదుపరి చర్యల పై ఓ నిర్ణయానికి వస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## తెలంగాణ సదర్ సమ్మేళనికి హాజరైన రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ శ్రీ చల్లా నరసింహారెడ్డి గారు



ఎన్టీఆర్ స్టేడియం ఆవరణలో సికింద్రాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ అంజన్ కుమార్ యాదవ్ మరియు రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ సదర్ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర TUFIDC చైర్మన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ చల్లా నరసింహారెడ్డి గారు మరియు మీర్పేట్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా బాల్ రెడ్డి గారు మరియు తదితరులు..

## ఘనంగా అన్న సమారాధన కార్యక్రమం





రావులపాలెం అక్టోబర్ 27 ప్రజా స్వేచ్ఛ

ఈతకోట గ్రామ జాతీయ రహదారి చెంతనే కొత్త సెంటర్లో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధనను ఘనంగా నిర్వహించారు. రావులపాలెం మండలం పరిధిలో ఈతకోట గ్రామంలోని జాతీయ రహదారి చెంతనే కొత్త సెంటర్లో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయం వద్ద ఆదివారం నాడు ఘనంగా భారీ అన్న సమారాధనను నిర్వహించారు. విజయదశమిని పురస్కరించుకుని ఆలయ కమిటీ చైర్మన్ వెలుగట్ల రామకృష్ణ. కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో దాతల సహాయ సహకారాలతో సుమారు ఐదు వేల మందికి అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు, యువకులు, భక్తులు పాల్గొని దుర్గామాతని దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన రవీంద్ర

వలిగొండ అక్టోబర్ 27 ప్రజా స్వేచ్ఛ

పట్టణ కేంద్రంలోని మధిర గ్రామమైన మల్లేపల్లి కి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు పల్లెర్ల యాదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు ఐటిపాముల రవీంద్ర ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్ పల్లెర్ల సుధాకర్ పల్లెర్ల రామచంద్రం పనుమటి కిషన్ పల్లెర్ల మురళి పల్లెర్ల సహదేవ్ పల్లెర్ల మత్స్యగిరి పల్లెర్ల కిరణ్ పల్లెర్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు



# నరకానికి దారి అడుగడుగున గండం





-ఇలాంటి రోడ్డు మరి ఎక్కడో లేదు.
ఈ రోడ్డు చూడాలంటే రండి
- రోడ్డు రవాణా సంస్థ వారు ఒకసారి రండి
చూసి ఆలోచించండి
-వెల్లంకి నుండి గుంద్రంపల్లి వెళ్లే రహదారి సమస్య గురించి అన్ని పార్టీ నాయకులతో వంటావార్పు ప్రోగ్రా

ప్రజా స్వేచ్ఛ అక్టోబర్ 27 రామన్నపేట మండలం
ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి నకిరేకంటి గణేష్, మాట్లాడుతూ, 2003లో తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు అధికారంలో, ఉన్నప్పుడు ఈ రోడ్డు వేయడం జరిగింది. ఇప్పటికీ 21 సంవత్సరాలు అయింది. ఈ రోడ్డు నిర్మించి. గత సంవత్సరం తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర, కూడా చెప్పడం జరిగింది. ఆ తర్వాత సిపిఎం పార్టీ వాళ్లు కూడా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మిగతా పార్టీ వాళ్లు కూడా పలు రకాలుగా ఈ రోడ్డు సంబంధించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నాయకులు చాలాసార్లు అధికారుల దృష్టికి కూడా ఈ సమస్య తీసుకుపోవడం జరిగింది. ఈ నియోజకవర్గంలో ఇప్పటికి ఐదుగురు ఎమ్మెల్యేలు మారినారు. కానీ ఈ రోడ్డుమీద ఎలాంటి దృష్టి సారించలేకపోయారు. ఈ రోడ్డు మీద నడిచే ప్రయాణికులు ఏ టైం లో ఏం జరుగుతుందో, అని కూడా తెలియని పరిస్థితిలో ప్రయాణిస్తున్నారు. దీనిపై గౌరవనీయ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం స్పందించి, రోడ్డుకు టెండర్లు వేసి త్వరగా రహదారి పడే విధంగా చర్యలు చేపడతారని, తెలుగుదేశం పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు మీర్జా ఫజల్ బేగ్, డిఎస్పి నాయకులు నకిరేకంటి నరేందర్, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పోచబోయిన మల్లేష్, కుర్మ మహేందర్, జనసేన పార్టీ నాయకులు తుడి సంజయ్ మాట్లాడుతూ, రహదారి సమస్య పరిష్కరించకపోతే, త్వరలో కార్యచరణ మొదలు పెడతామని, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీటీసీ బర్ల బాబురావు , ఆది జాంబవ యువజన సంఘం. మాజీ అధ్యక్షులు ఎర్రోళ్ల నరసింహ పాల్గొన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో ముసునూరు ప్రదీప్, అవనగంటి మల్లేష్, మల్లేష్ తీన్మార్ మల్లన్న టీం కాకి శ్రీకాంత్, గుర్రం మహేష్, బర్ల మహేష్, కూరేళ్ల శ్రవణ్ కుమార్, కూరెళ్ళ నవీన్, నకిరేకంటి నాగరాజు, నకిరేకంటి నితిన్, కాకి సురేష్ కాత్రేగు రాజు నకిరేకంటి మధు, కాత్రేగు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు పై నుండి జారిపడిన మరో గీత కార్మికుడు

-గౌడ కులస్తుల బాధలు ప్రభుత్వం పట్టించు కోవాలి
-ప్రభుత్వం తక్షణమే 10 లక్షలు ఎక్స్గ్రేషన్ చెల్లించాలి



ప్రజా స్వేచ్ఛ అక్టోబర్ 27 వలిగొండ మండలం:
పైల్వాన్ పురం గ్రామానికి చెందిన కల్లెపు మహేష్ తండ్రి చిన్న రాములు, వయస్సు 23వృత్తిలో భాగంగా కల్లు తియుటకు ఈరోజు ఉదయం వెల్లగా ప్రమాదవశాత్తు, మోకుజారి కింద పడడం జరిగినది. ప్రమాదం తెలిసిన వెంటనే తీవ్రంగా గాయపడిన మహేష్ ను, తోటి వారు రామన్నపేట హాస్పటల్ కు తరలించినారు. డాక్టరు పరిశీలించి హాస్పటల్లో జాయిన్ చేసుకున్నారు. ప్రమాద విషయం తెలిసి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు. జిల్లా ఉపాధ్యక్షుడు భావండ్లపల్లి బాలరాజు , మహేష్, పరామర్శించి ప్రభుత్వం తక్షణమే, ఎక్స్గ్రేషియా చెల్లించాలని, ప్రభుత్వాన్ని కోరారు. మండల అధ్యక్ష కార్యదర్శులు పులి బిక్షం ,ఎర్ర రవీందర్, మండల కమిటీ సభ్యులు పబ్బతి ఆంజనేయులు, రాగిరి బాలకృష్ణ, బావుండ్లపల్లి సత్యం, వారి వెంట ఉన్నారు.

# నూతన హొటల్ సాయి కృష్ణ గ్రాండ్ ఘనంగా ప్రారంభం

-సాయి కృష్ణ గ్రాండ్ హొటల్ ను ప్రారంభించిన నల్గొండ జిల్లా విజిలెన్స్ ఎస్పి మధుసూదన్ రావు
-కస్టమర్ల సంతృప్తి... కొండంత ఆశీస్సులతో...
హొటల్ రంగంలో 40 సంవత్సరాల విశేష అనుభవం
-కస్టమర్ల సంతృప్తితోనే హొటల్ రంగంలో మనుగడ
-నల్గొండ జిల్లా విజిలెన్స్ ఎస్పీ మధుసూదన్ రావు





ప్రజా స్వేచ్ఛ సూర్యాపేట అక్టోబర్ 27:
కస్టమర్ల అభిరుచికి అనుగుణంగా హొటల్ నిర్వాహణ ఉండాలని, రుచి, శుభ్రత, ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ కస్టమర్ల సంతృప్తి తోనే కొండంత ఆశీస్సులు లభించినట్లు అవుతుందని నల్గొండ జిల్లా విజిలెన్స్ ఎస్పి మధుసూదన్ రావు అన్నారు. గత 40 సంవత్సరాలుగా హొటల్ రంగంలో విశేష అనుభవం సాధించి కస్టమర్ల అభినందనలు అందుకుంటున్న సాయి కృష్ణ హొటల్స్ అధినేత మట్టపల్లి వెంకన్న ఆధ్వర్యంలో మరొక నూతన హొటల్ హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి పై చౌటుప్పల్ కు ఎనిమిది కిలోమీటర్ల ముందుగా కైతాపూర్ విలేజ్ వద్ద ఆదివారం ఘనంగా ప్రారంభించారు. నల్గొండ జిల్లా విజిలెన్స్ ఎస్పి మధుసూదన్ రావు నూతన హొటల్ సాయి కృష్ణ గ్రాండ్ ను రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మధుసూదన్ రావు మాట్లాడుతూ కస్టమర్ల అభిరుచి, ఆస్వాదనకు అనుగుణంగా వివిధ రకాల వెరైటీలతో రుచికి, శుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ మరింతగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కస్టమర్ల సంతృప్తితోనే హొటల్ రంగం మనుగడ ఉంటుందని చెప్పారు.కేవలం వ్యాపార ధోరణితోనే కాకుండా కస్టమర్ల ఆరోగ్యాన్ని కూడా దృష్టిలో ఉంచుకొని ఇన్ని సంవత్సరాలుగా పేరు ప్రఖ్యాతలు సాధించిన సాయి కృష్ణ హొటల్స్ నేటితో మరొక హొటల్ ను ప్రారంభించడం అభినందనీయమని, హొటల్ రంగంలో ఉన్న అనుభవంతో ఇక్కడ కూడా రాణించాలని అభినందనలు తెలిపారు. సాయి కృష్ణ హొటల్ అధినేత మట్టపల్లి వెంకన్న మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా కస్టమర్ల సంతృప్తి... వారి ఆశీస్సులు, కస్టమర్ల కొండంత దీవెనలతో హొటల్ రంగంలో విశేష అనుభవంతో సేవలందిస్తున్నామని వివరించారు. ఎప్పటి లాగానే కస్టమర్ల పట్ల తమకు అభిమాన,ఆప్యాయతలు ఉంటాయని, కస్టమర్ల ఆదరాభిమానాలు తమకు ముఖ్యమని, క్వాలిటీకి ప్రాధాన్యతనిస్తూ ఎప్పటిలాగానే కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా హొటల్ నిర్వహణ ఉంటుందని వెల్లడించారు. ఇంకా ఈ హొటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ అధినేత పడమటి రామ్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొక్క రాము గౌడ్, రియల్ ఎస్టేట్ అధినేత బషీర్, సీనియర్ జర్నలిస్ట్, గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ కృష్ణ ,బంటు నాగరాజు, హొటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎస్పి మధుసూదన్ రావును ఘనంగా సన్మానించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం




శంకర్ పల్లి ప్రజా స్వేచ్ఛ అక్టోబర్ 27
రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం జనవాడలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-2003 లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 21 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా జనవాడ ట్యాగ్ గ్రీన్ ఫీల్డ్ పంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఆహ్వానించి, వారికి పాదాభివందనం చేసి పూలమాలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం తమతో పాటు చదువుకొని మృతి చెందిన తమ మిత్రులకు ఘనంగా నివాళి అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని, ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలకు మరమత్తులు, ఇతర అభివృద్ధి పనులకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



ప్రజా స్వేచ్ఛఅక్టోబర్ 27 రామన్నపేట మండలం
ఎన్నారం గ్రామం మాజీ ఉప సర్పంచ్ పల్సం బిక్షం గౌడు కుమారుని వివాహము రామన్నపేట పట్టణ కేంద్రంలోని జేపీ ఫంక్షన్ హాల్ లో జరగగా, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించడం, జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం. మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు. గొరిగే నరసింహ. నాయకులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మిరియాల మల్లేశం, బాలగోని శివ, మోట రవీందర్, జాల అమరేందర్ రెడ్డి, కల్లూరి నరేష్, ఎండి మోసబ, బొంత్ శేఖర్, ఎండి ఆమీర్, ఎండి ఆరిఫ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# మృతి చెందిన రచ్చ శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థక సహకారం అందించిన మునిపంపుల న్యాయవాదులు



ప్రజా స్వేచ్ఛే అక్టోబర్ 27 రామన్నపేట మండలం
ఇటీవల కాలంలో మునిపంపుల గ్రామానికి చెందిన రచ్చ శ్రీనివాస్ అనారోగ్యంతో, మృతి చెందిన్నారు. అతనిది నిరుపేద కుటుంబం. కాబట్టి అతని కటుంబానికి పెద్దమనసుతో, మునిపంపుల న్యాయవాదుల తరుపున మేకల దుర్గయ్య, యాదాసు యాదయ్య,చేతుల మీదుగా వారికి 21000/- రూపాయలు ఆర్థిక సహకారం, అందించడం జరిగింది.ఈ సహకారం అందించిన లాయర్స్ ఈపూరి విశ్వప్రసాద్, మిర్యాల రవీందర్,ఈపూరి లక్ష్మి నర్సింహా స్వామి, పెందోట శ్రీనివాస్, ,పెద్ది కవిత,మాదవి,దామెర నాగేశ్వర్ రావు, తదితర న్యాయవాదులు సహకారం అందించడం జరిగింది.ద

# తుర్కయంజాల్ లో ఏ.డి.ఎం.ఎస్ షోరూం ప్రారంభోత్సవం



తుర్కయంజాల్ ప్రజా స్వేచ్ఛ అక్టోబర్ 27:
తుర్కయంజాల్ మున్సిపాలిటీ లో ఏడిఎంఎస్ బైక్ షోరూం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా డెవలప్మెంట్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి విచ్చేసి ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఎలక్ట్రికల్ వాహనాలే ఎక్కువ మొత్తంలో వినియోగంలోకి వస్తాయని ఎలక్ట్రికల్ వాహనాల ద్వారా ఎంతో మేలు జరుగుతుందని పొల్యూషన్, పెట్రోల్ మొదలైనవి సేవ్ చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. ఎడిఎంఎస్ యజమానులు కమటం చంద్రశేఖర్, లింగం శ్రీకాంత్, లింగం శ్రీధర్, వెంకటేష్ గౌడ్, యువ నాయకుడు అభిషేక్ రెడ్డి, పుర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త కురుమ మంగమ్మ, కుంట గోపాల్ రెడ్డి, కవిత శేఖర్ గౌడ్, బచ్చిగల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంక్ బండ్ వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణం కు శంకుస్థాపన చేసిన మంత్రి కిషన్ రెడ్డి



ప్రజా స్వేచ్ఛ హైదరాబాద్, అక్టోబర్ 27:
సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలోని ముషీరాబాద్ నియోజకవర్గం, కవాడిగూడ డివిజన్, లోయర్ ట్యాంకుబండ్ దగ్గర ఉన్న దోబి ఘాట్ లో నూతనంగా ఏర్పాటు చేయనున్న కమ్యూనిటీ హాల్ కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి శంకుస్థాపన చేశారు, ఎంపీ నిధుల కింద కట్టనున్న ఈ కమ్యూనిటీ హాల్ స్థానిక ప్రజలకు వివిధకార్యక్రమాలకుఉపయోగపడనుందనీ కిషన్ రెడ్డి తెలిపారు, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తన వంతు సహాయం అందించడానికి మరింత కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బస్తీ వాసులు రజక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

# మంత్రి అనుచరులా... మజాకా!

**-మూడు నెలలుగా రైస్ మిల్ నడపకుండా అడ్డుపడుతున్న మంత్రి అనుచరులు.**

**-మంత్రి ఆదేశాలతో న్యాయం చేయాల్సిన రెవెన్యూ పోలీసు అధికారులు పట్టించుకోని వైనం.**

**-ఏడి సర్వేలో భూమి లేదని తేలిన రైస్ మిల్ నడపకుండా ముళ్ళకంచె వేసిన మంత్రి అనుచరులు**









మెదక్ జిల్లా ప్రజా స్వేచ్ఛ

రాజకీయ నాయకుల ఒత్తిడికి రెవెన్యూ, పోలీసు అధికారులు లు కళ్ళు మూసుకుని కూర్చున్నారు. దీంతో గతంలో అమ్ముకున్న భూమి లో నిర్మించిన రైస్ మిల్లు నడవకుండా మూడు నెలలుగా రైస్ మిల్ యజమానికి నరకయాతన చూపుతున్న పోలీసులకు మిల్లు యజమాని ఫిర్యాదు చేసిన మంత్రి ఒత్తిడితో పోలీసులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. మా వెనుక మంత్రి ఉన్నాడు అన్న ధైర్యంతో మిల్లులోకి ఎవరు వెళ్లకుండా ముళ్ళ కంచె ఏర్పాటుచేసి మిల్లు నడవకుండా అడ్డుకుంటున్నారు. మండల స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు మంత్రి ఒత్తిడితో పాటు పెద్ద ఎత్తున ముడుపులు ముట్టడంతో తమ సమస్య పరిష్కారం కావడం లేదని కోర్టు ఇచ్చిన స్టే ను సైతం పోలీసులు రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం రంగంపేట పరిసర గ్రామంలో బంధుత్వం గల నలగొండ జిల్లాకు చెందిన సీనియర్ మంత్రి వద్ద రంగంపేటలోని కొంతమంది వ్యక్తులు గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. వారికి సంబంధించిన సర్వే నెంబర్ 205 లో 1978వ సంవత్సరంలో రైస్ మిల్ యజమాని నర్సింగరావు 35 గుంటల భూమి కొనుగోలు చేశాడు అందులో రైస్ మిల్ నిర్మాణం కోసం 20 గుంటల భూమిని నాలా కన్వెన్షన్ చేసి సుమారు 20 సంవత్సరాల క్రితమే రైస్ మిల్ నిర్మించి నడుపుతున్నాడు. కాగా గత మూడు నెలలుగా తనకు భూమి అమ్మిన వ్యక్తి వారసులు (మంత్రి వద్ద పని చేస్తున్న వ్యక్తులు) తమకు రైస్ మిల్ నిర్మించిన స్థలంలో ఇంకా భూమి వస్తుందంటూ రైస్ మిల్ నడవకుండా మూడు నెలలుగా ముళ్ళ కంచె వేస్తూ అడ్డుకుంటున్నారు. దీంతో మిల్లు యజమాని రెవెన్యూ పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసి మండల సర్వేయర్ ద్వారా ఒకసారి సర్వే జరిపించారు. మరోసారి జిల్లా కలెక్టర్, కోర్టు ఆదేశాల మేరకు ఏడి సర్వే సైతం జరిపారు. సర్వే లో రైస్ మిల్ యజమాని 35 గుంటల భూమి కొనుగోలు చేయగా అతని కబ్జాలో 34 గుంటల భూమి మాత్రమే ఉన్నట్లు తేలింది అయినప్పటికీ మంత్రి అండదండలతో మిల్లు నడపకుండా ముల్లెకంచే వేస్తూ అడ్డుకుంటున్నారు. దీంతో మిల్లు యజమాని కుటుంబ సభ్యులు పోలీసు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన తామేమీ చేయలేమంటూ అధికారులు చేతులెత్తేస్తున్నారు న్యాయం చేయాల్సిన రెవెన్యూ పోలీస్ అధికారులే చేతులెత్తేయడంతో మిల్లు యజమాని తనకు న్యాయం జరగాలని కోర్టుకు వెళ్ళాడు. కోర్టులో సమస్య పరిష్కారం అయ్యేవరకు యదస్థితి కొనసాగించాలని మిల్లు నడిచేలా చూడాలని కోర్టు పోలీసు అధికారులను ఆదేశించిన మంత్రి ఒత్తిడితోపాటు పెద్ద ఎత్తున ముడుపులు ముట్టడంతో పోలీసు అధికారులు మిల్లు యజమానిని కోర్టు కేసు విత్ డ్రా చేసుకోవాలని మౌఖికంగా ఆదేశిస్తున్నారు. దీనంతటికీ కారణం రాజకీయ ఒత్తిల్లె నని తెలుస్తుంది. లేని భూమికి తామే వారసులం అంటూ అక్రమాలకు తెరలేపిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసులే వారికి వత్తాసు పలుకుతుండడం ఏమిటని మండలంలో చర్చనీయాంశంగా మారింది అయినా మాకు ఏంటి అంటూ పోలీసులు, రెవెన్యూ అధికారులు అక్రమార్కులకే వత్తాసు పలుకుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగి ఇలాగే కొనసాగితే ఇలాంటి సంఘటనలు మరెన్నో జరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా పోలీసు రెవెన్యూ అధికారులు రాజకీయ ఒత్తిడి లకు లొంగకుండా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని రంగంపేట పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# సమాజ సేవలో శ్రీ కృష్ణా యూత్ ఎల్లపుడు ముందడుగు వేస్తూ ముందుకు సాగుతోంది...

**-శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి నందు ఉచిత కంటి పరీక్షలు,వైద్యం,మందుల పంపిణీ..**

**-మెగా మెడికల్ క్యాంప్ ను ప్రారంభించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్**




శేరిలింగంపల్లి ప్రజా స్వేచ్ఛ

శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో అపోలో హాస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపును ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు అనంతరం నిర్వాహకులను,వైద్యులను అభినందించారు. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.ల్ ఎంతో మంది వ్యాధిని గుర్తించలేక వైద్యానికి దూరమవుతూ అనేక రోగాల బారిన పడుతున్నారని ,రోగికి వచ్చిన వ్యాధిని గుర్తించలేక హాస్పిటల్‌కి వెళ్లే స్థోమత లేక దుర్భరమైన జీవితం గడుపుతూ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. కుటుంబ పోషణలో భాగంగా రోజు కూలి పనులకు వెళ్లి సరైన ఆహారం లేక ఈ కాలుష్యం వలన రోగాల బారిన పడుతున్నారని,అలాంటి వారికి వెన్నుదన్నుగా శ్రీ కృష్ణా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య సేవలు అందించడం చాలా గొప్ప పరిణామం అని అన్నారు. అంతే కాకుండా ప్రతి ఒక్కరూ మద్యపానానికి దూరంగా ఉండాలని చెడు అలవాట్లకు బానిసలు కాకుండా తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కోరారు.ఎలాంటి సమస్యలు ఉన్నా తక్షణమే స్పందిస్తామని హామీనిచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే తమ అంతిమ లక్ష్యం అని,శ్రీ కృష్ణ యూత్ సభ్యులు ఎప్పుడు ఇలాంటి మరిన్ని సేవ కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అవసరం ఉన్న అన్ని రకాల వైద్య సేవలను అందించాలని అందుకు మా వంతు సహకారం ఉంటుందని అపోలో హాస్పిటల్స్ డాక్టర్లను కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ వివరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు



పల్లపు సురేందర్, అనిల్,రోహిత్ గౌడ్,డీసీసీ ఉపాధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి,శ్రీ కృష్ణ యూత్ చైర్మన్ పి.శ్రీనివాస్ రెడ్డి,శ్రీ కృష్ణ యూత్ రాష్ట్ర ప్రెసిడెంట్ అభిషేక్ గౌడ్,నల్లగండ్ల ప్రెసిడెంట్ ఆదిత్య ముదిరాజ్, హనుమంతు, సతీష్ చారి,శివనంద రెడ్డి, ప్రతిష్ యాదవ్, కిరణ్, అంకుష్ సింగ్, సాయినాథ్, శ్రీకాంత్ యాదవ్, సంగమేష్, గోపాల్, దేవేందర్, మూర్తుజ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం

**-మాధవరం కృష్ణారావు**

కూకట్ పల్లి ప్రజా స్వేచ్ఛ

ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణను తట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతూ అసంబద్ధమైన కేసులు నమోదు చేయడంతో పాటు అక్రమంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. రాజ్ పాకాల తన కుటుంబ సమేతంగా తన నివాసంలో జరుపుకుంటున్న ఫంక్షన్(పార్టీ)నీ చిలువలు పలువలుగా చేస్తున్న ప్రభుత్వ పెద్దల డైరెక్షన్ లో పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం సిగ్గు చేటు. ఎక్కడో జరిగిన పార్టీని ఎక్కడో ఎవరికో ముడిపెట్టడం ద్వారా రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నిందననడంలో సందేహం లేదు. రాజ్ పాకాల తన నివాసంలో తన తల్లీ పిల్లలతో పాటు ఇతర కుటుంబ సభ్యులతో కలిసి చేసుకున్న పార్టీని రేవ్ పార్టీ అంటూ ఫామ్ హౌస్ లో జరిగిందంటూ తప్పుడు మీడియాకు తప్పుడు సమాచారం ఇస్తూ కుటుంబ సభ్యులనీ కూడా అవమానకరంగా చిత్రీకరించే విధంగా పూర్తిగా కుట్రపూరితంగా కాంగ్రెస్ ప్రభుత్వ డైరెక్షన్ లో పోలీసులు వ్యవహారిస్తుండటాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, రాబోయేరోజుల్లో వారే తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. హైడ్రా తో పాటు మూసీనదిలో కాంగ్రెస్ ప్రభుత్వం అప్రదిష్ట మూటగట్టుకోవడంతో దాని నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి అక్రమంగా కేసులు నమోదు చేస్తూ దుష్ట రాజకీయాలకు పాల్పడుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు విమర్శించారు. ఓ ఇంటిలో జరిగిన ఫంక్షన్ ను బీ ఆర్ ఎస్ పార్టీ పెద్దలకు ముడిపెట్టడాన్ని అడ్డుకుంటున్న ఎమ్మెల్యేలను ఎంఎల్సీ లను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

## బిటి రోడ్డు పనులను కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు



శేరిలింగంపలి ప్రజా స్వేచ్ఛ

వివేకానంద నగర్ డివిజన్లోని వివేకానంద నగర్ కాలనీ లో సుమారు 55 లక్షల రూపాయలతో జరుగుతున్న బిటి రోడ్డు పనులను ఏఈ శ్రావణి తో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు కలిసి పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ వివేకానంద నగర్ కాలనీలో ఇంకా కొన్ని సీసీ రోడ్లు మంజురై ఉన్నాయి వాటిని కూడా తొందరగా పనులు చేయిస్తామని ఇంకా సీవరేజ్ (మురుగునీటి)లైన్లు వేయాల్సి ఉన్నాయి కాబట్టి సీవరేజ్ లైన్స్ వేసి మిగిలిన రోడ్లు కూడా మంజూరు చేయించి కాలనీ ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తామని అన్నారు.

## గ్యార్వి షరీఫ్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జిల్లా గణేష్





శేరిలింగంపల్లి ప్రజా స్వేచ్ఛ

అల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలో ఎన్ టి ఆర్ నగర్ , మరియు కె టి ఆర్ సి కాలనీలో మైనారిటీ సోదరులు నిర్వహించిన గ్యార్వి షరీఫ్ కార్యక్రమంలో పాల్గొన్ననాయకులు జిల్లా గణేష్ నేత, ఈ కార్యక్రమంలో రెహమాన్, రూబెన్, శివ,ఫజల్, మజర్,గౌస్, ఇస్మాయిల్,జాఫర్, కృపాకర్,మతపెద్దలు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని అభినందించిన శేరి సతీష్ రెడ్డి



కూకట్ పల్లి ప్రజా స్వేచ్ఛ

విదేశీ పర్యటన ముగించుకొని రాష్ట్రానికి విచ్చేసిన రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అభినందించారు. మూసిని అభివృద్ధి చేయడంలో భాగంగా దక్షిణ కొరియాలోని సీయో నగరంలోని చెంగేయే చూన్ నదిని తిలకించడానికి ఎమ్మెల్యేల ప్రతినిధి బృందంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెళ్లారు. అక్కడి నుండి రాష్ట్ర అభివృద్ధి గురించి మీడియాతో మాట్లాడిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దీపావళికి ముందే బాంబులు పేలుతాయి అని రాజకీయ ఉపన్యాసం చేశారు. దీంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకుంది. ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో... కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, శేషగిరి నాయుడు, మొయిజ్.. తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

# ఐపీఓకు ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ ..
## ఎప్పుడో తెలుసా..?!

ఎల్ఐసీ, హ్యుండాయ్ తర్వాత స్విగ్గీదే అతిపెద్ద ఐపీఓ కానున్నది. నవంబర్ ఆరో తేదీన మొదలై ఎనిమిదో తేదీన స్విగ్గీ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ ముగుస్తుందని సమాచారం. దీనికి సంబంధించి స్విగ్గీ ఖచ్చితమైన తేదీలు ఈ వారంలోనే వెల్లడించనున్నది. ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా రూ.6,800 కోట్లు, తాజా ఈక్విటీ షేర్ల జారీ ద్వారా రూ.4,500 కోట్ల నిధులు సేకరించడం స్విగ్గీ లక్ష్యంగా కనిపిస్తున్నది. మొత్తం 11.2 బిలియన్ డాలర్ల నిధులు సేకరించడమే లక్ష్యంగా స్విగ్గీ ఐపీఓ ఉండనున్నది. ప్రస్తుతం స్టాక్ మార్కెట్లలో అనిశ్చితి నేపథ్యంలో స్విగ్గీ తన ఐపీఓ ఇన్షియల్ టార్గెట్ 15 బిలియన్ డాలర్ల లక్ష్యంలో 25 శాతానికి కుదించుకున్నట్లు ఆ సంస్థ వర్గాలు చెబుతున్నాయి. 2022లో యూఎస్ అసెట్ మేనేజర్ ఇన్వెస్కో 700 మిలియన్ల డాలర్ల నిధుల సేకరణతో స్విగ్గీ కంపెనీ మార్కెట్ విలువ (ప్రైవేట్) 10.7




బిలియన్ డాలర్లు. మార్స్యూ ఫండ్స్ బ్లాక్ రాక్, కెనడా పెన్షన్ ప్లాన్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు (సీపీపీఐబీ) వంటి సంస్థలు ఐపీవో ద్వారా స్విగ్గీలో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉంది. ఆన్ లైన్ ఫుడ్ డెలివరీ రంగంలో మరో సంస్థ జొమాటోతో స్విగ్గీ పోటీ పడుతున్నది. ఆన్ లైన్ ఫుడ్ డెలివరీతోపాటు కస్టమర్లకు కేవలం 10 నిమిషాల్లో గ్రాసరీ వస్తువుల సరఫరాకు 'క్విక్ కామర్స్' రంగంలో అడుగు పెట్టాయి. దేశీయ స్టాక్ మార్కెట్లలో ప్రస్తుతం కొంత సానుకూల ధోరణి నెలకొనడంతో స్టార్టప్‌లు మొదలు ఫిన్ టెక్ కంపెనీలు, ఆటోమొబైల్ తదితర కంపెనీలు ఐపీఓ ద్వారా లిస్టింగ్ అవుతున్నాయి. ఇటీవల దక్షిణ కొరియా కార్ల తయారీ సంస్థ హ్యుండాయ్ మోటార్ ఇండియా కూడా ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్లలో లిస్టయింది. తాజాగా ఆన్ లైన్ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ 'స్విగ్గీ సైతం ఐపీఓకు సిద్ధమైంది. ఈ ఐపీఓ ద్వారా రూ.11,300 కోట్ల నిధులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. నవంబర్ మొదటి వారంలో ఐపీఓ ప్రారంభం అవుతుందని తెలుస్తోంది.

# డెలివరీ బాయ్స్ కష్టాలు ఆ ఈవీతో దూరం..


### నయా త్రీవీలర్ ఈవీ లాంచ్ చేసిన కొమాకీ




కొమాకీ ఎలక్ట్రిక్ నాయ క్యాట్ 3.0 ఎన్ఎక్స్‌టీ డెలివరీ బైక్‌ను ఇటీవల విడుదల చేసింది. చిన్న, మధ్య తరహా వ్యాపారుల డెలివరీ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎలక్ట్రిక్ త్రీ వీలర్ పరిచయం చేశారు. క్యాట్ 3.0 ఎన్ఎక్స్‌టీ రెండు వేరియంట్లలో అందుబాటులో ఉంటుంది. గ్రాఫేన్, ఎల్ఐపీఓ4 వేరియంట్‌లలో అందుబాటులో ఉండే ఈవీ త్రీవీలర్స్ ధరలు రూ. 1.20 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమై రూ. 1.49 లక్షల (ఎక్స్-షోరూమ్) వరకు ఉంటాయి. గ్రాఫేన్ 180 కిమీ పరిధిని అందిస్తుండగా, ఎల్ఐపీఓ 4 మాత్రం ఒక్కసారి ఛార్జ్ చేస్తే 200 కిమీ కంటే ఎక్కువ ప్రయాణిస్తుందని కొమాకీ ప్రతినిధులు చెబుతున్నారు. క్యాట్ 3.0 ఎన్ఎక్స్‌టీ అనేది యాప్ ఆధారిత బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనమని పేర్కొంటున్నారుకొమాకీ ఈ-ఫ్లీట్ మెటల్ బాడీ తయారు చేశారు. అలాగే ఈ త్రీవీలర్ కన్వర్టిబుల్ సీట్లతో వస్తుంది. ఈ ఈవీ వాహనం గరిష్టంగా 500 కిలోల సామర్థ్యంతో కూర్చోవడానికి, లోడ్ మోయడానికి తగినంత స్థలంతో వస్తుంది. క్యాట్ 3.0 ఎన్ఎక్స్‌టీ కన్వర్టిబుల్ స్వభావం మల్టీ లోడ్ కాన్ఫిగరేషన్లను తీసుకువెళ్లడానికి అనుమతిస్తుంది. ఈ ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లో అనేక ఫీచర్లు ఉన్నాయని కొమాకీ ప్రతినిధులు చెబుతున్నారు. ఈ త్రీ వీలర్‌లో పార్కింగ్ అసిస్ట్, క్రూయిజ్ కంట్రోల్, ఇంక్లైన్ బ్రేక్ లాకింగ్, మూడు చక్రాలపై డిస్క్ బ్రేక్లు, స్పష్టమైన విండ్ షీల్డ్ ఉన్నాయి. క్యాట్ 3.0 ఎన్ఎక్స్‌టీ మూడు గేర్ మోడ్లతో వస్తుంది. ఎకో, స్పోర్ట్, టర్బో మోడ్‌లతో వచ్చే ఈ ఈవీ త్రీ వీలర్ డెలివరీ బాయ్స్‌ను ఆకట్టుకుంటుందని కొమాకీ ఎలక్ట్రిక్ డివిజన్ సహ వ్యవస్థాపకుడు గుంజన్ మల్హోత్రా చెబుతున్నారు. దేశంలోని ప్రతి మూలలో తమ వ్యాపారాలను అభివృద్ధి చేయడానికి చిన్న వ్యాపారాలను బలోపేతం చేయడం కోసం ఈ ఈవీ త్రీ వీలర్‌ను లాంచ్ చేశామని పేర్కొంటున్నారు.

# 31న చైనాలో వన్‌ప్లస్ 13 లాంచింగ్..
## త్వరలో గ్లోబల్ మార్కెట్లోకి..?!

పముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వన్‌ప్లస్ తన వన్‌ప్లస్ 13 ఫోన్ ను ఈ నెల 31న చైనా మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ఈ ఫోన్ క్వాల్ కామ్ న్యూ స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ చిప్ తో పని చేస్తుంది. ఆండ్రాయిడ్ 15 బేస్డ్ కలర్ ఓఎస్ వర్షన్ పై పని చేస్తుంది. మూడు రంగుల ఆప్షన్లలో మార్కెట్లోకి వస్తున్నది. త్వరలో భారత్ సహా గ్లోబల్ మార్కెట్లలో ఈ ఫోన్ ఆవిష్కరిస్తారు. వన్ ప్లస్ 13 ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు హెచ్డీఆర్౦, డోల్బీ విజన్, సెకండ్ జనరేషన్ ఓరియంటల్ ఎక్స్2 8టీ ఎల్టీపీఓ అమోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. ఐ -ప్రొటెక్షన్ కోసం



యాంటీ ఫ్లిక్కర్ టెక్నాలజీతో డీసీ డిమ్మింగ్ సపోర్ట్ ఆఫర్ చేస్తుంది. తడి చేతులతోనూ ఆపరేట్ చేసేందుకు వీలుగా రైన్ టచ్ 2.0 టెక్నాలజీ కూడా ఉంటుంది వన్‌ప్లస్ 13 ఫోన్ 24 జీబీ ర్యామ్ విత్ ఒక టిగా బైట్ స్టోరేజీ కెపాసిటీ కలిగి ఉంటుంది. హసెల్ బాండ్ ట్యూన్ చేసిన ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్ తో వస్తుంది. 50-మెగా పిక్సెల్ సోనీ ఎల్వైటీ -808 ప్రైమరీ కెమెరా విత్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్, 50-మెగా పిక్సెల్ పెరిస్కోప్ టెలిఫోటో కెమెరా, 50-మెగా పిక్సెల్ అల్ట్రా వైడ్ కెమెరా విత్ 120 - డిగ్రీ ఫీల్డ్ ఆఫ్ వ్యూ ఉంటాయి.

# ఆస్ట్రేలియా పర్యటనకు భారత జట్టు..
## ఎప్పుడు బయలుదేరుతుందంటే?

## స్పోర్ట్స్

ప్రస్తుతం భారత క్రికెట్ జట్టు న్యూజిలాండ్‌తో స్వదేశంలో టెస్ట్ సిరీస్ ఆడుతోంది. ఆ తర్వాత రోహిత్ శర్మ సేన వచ్చే నెలలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియాలో ప్రారంభం కానున్న టెస్టు సిరీస్‌కి టీమిండియా బయలుదేరే తేదీ వెల్లడైంది. నవంబర్ 10న టీమిండియా ఆస్ట్రేలియా వెళ్లనుంది.ఎక్స్‌ప్రెస్ స్పోర్ట్స్ నివేదిక ప్రకారం, బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కోసం భారత జట్టు వచ్చే నెల 10న ఆస్ట్రేలియాకు బయలుదేరుతుంది. రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు జనవరి ప్రారంభం వరకు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఇరు జట్ల మధ్య 5 మ్యాచ్‌ల సుదీర్ఘ టెస్ట్ సిరీస్ జరగనుంది. కంగారూ దేశానికి చేరుకున్న తర్వాత, నవంబర్ 15న భారత్ ప్రాక్టీస్ మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్ నవంబర్ 15 నుంచి 17 వరకు భారత్ ఎతో జరగనుంది. ఆ తర్వాత నవంబర్ 22 నుంచి ఇరు జట్ల మధ్య టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. ఈ టెస్టు సిరీస్‌లో తొలి



మ్యాచ్ పెర్త్‌లోని డబ్ల్యూఏసీఏ క్రికెట్ స్టేడియంలో జరగనుంది. ఆ తర్వాత డిసెంబరు 6 నుంచి అడిలైడ్‌లో ప్రారంభమయ్యే రెండో టెస్టు మ్యాచ్‌కు ముందు మరో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనుంది.వంబర్ 22 నుంచి టెస్టు సిరీస్ ప్రారంభం..

తాజాగా ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లే భారత క్రికెట్ జట్టును ప్రకటించారు. రోహిత్ శర్మ కెప్టెన్సీలో కీలక ఆటగాళ్లతో పాటు మరికొందరు కొత్త ముఖాలకు కూడా జట్టులో అవకాశం లభించగా, ఇందులో హర్షిత్ రాణా, నితీష్ రెడ్డిలకు తొలిసారి టెస్టు జట్టులో అవకాశం దక్కింది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఈ మూడవ ఎడిషన్‌ను పరిగణనలోకి తీసుకుంటే, ఈ సిరీస్ భారతదేశానికి చాలా ముఖ్యమైనదిగా పరిగణిస్తున్నారు.

**బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కోసం టీమ్ ఇండియా జట్టు..**

రోహిత్ శర్మ (కెప్టెన్), జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, అభిమన్యు ఈశ్వరన్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, రవీంద్ర జడేజా, మహమ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్.

# క్రికెట్ అభిమానులారా క్షమించండి..


### - మహ్మద్ షమీ ఎమోషనల్ పోస్ట్

భారత్ వేదికగా 2023లో జరిగిన వన్డే వరల్డ్ కప్‌లో గాయపడి.. ఆ తర్వాత లండన్‌లో శస్త్ర చికిత్స చేయించుకున్న టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ పూర్తి స్థాయిలో ఫిట్‌నెస్ సాధించలేకపోయాడు. దీంతో భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య వచ్చే నెలలో జరగనున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి సెలక్టర్లు ఎంపిక చేయలేదు. ఈ మధ్యనే కసరత్తు మొదలు పెట్టడంతో సంపూర్ణంగా సిద్ధం కాలేకపోయాడు. దీంతో సెలక్టర్లు పరిగణనలోకి తీసుకోలేదు. ఫిట్‌నెస్ సాధించి జట్టుకు ఎంపిక కాలేకపోయినందుకు క్షమించాలని క్రికెట్ అభిమానులు, బీసీసీఐని మహ్మద్ షమీ కోరాడు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా భావోద్వేగ పోస్ట్



పెట్టాడు' నా వంతు కృషి చేస్తూ ఫిట్‌నెస్ విషయంలో రోజు రోజుకీ మెరుగుపడుతున్నాను. మ్యాచ్‌కు, దేశవాళీ క్రికెట్‌లో టెస్ట్ ఫార్మాట్ క్రికెట్ ఆడేందుకు ప్రతి రోజు కష్టపడుతూ ఉంటాను. క్రికెట్ అభిమానులందరికీ, బీసీసీఐకి నా క్షమాపణలు. అయితే అతి త్వరలో రెడ్ బాల్ క్రికెట్ ఆడటానికి నేను సిద్ధంగా ఉంటాను. లవ్ యూ ఆల్" అంటూ రాసుకొచ్చారు. ఈ సందేశంతో పాటు తన ఫిట్‌నెస్ కసరత్తులకు సంబంధించి ఒక వీడియోను కూడా పోస్ట్ చేశాడు. కాగా గతేడాది భారత్‌లో జరిగిన వన్డే ప్రపంచకప్‌లో షమీకి చీలమండ గాయం అయ్యింది. శస్త్రచికిత్స జరగడంతో ఆటకు దూరమయ్యాడు. అయితే బెంగళూరు, ఇండోర్‌లో జరిగే బెంగాల్ చివరి రెండు రంజీ ట్రోఫీ మ్యాచ్‌లలో షమీ తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకుంటే ఆస్ట్రేలియా పర్యటన రెండవ భాగంలో భారత జట్టులో షమీ చోటుదక్కించుకునే అవకాశాలు ఉన్నాయి. ఆస్ట్రేలియాతో తలపడనున్న జట్టులో మహ్మద్ షమీ లేకపోవడం భారత్‌కు పెద్ద నష్టమని ఆస్ట్రేలియా ప్రధాన కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ వ్యాఖ్యానించారు.

# నయా కెప్టెన్‌ను ఎంపిక చేసిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్



ఇస్లామాబాద్: వన్డే, టీ20 ఫార్మాట్ల నుంచి కెప్టెన్సీగా బాబర్ ఆజమ్ వైదొలగడంతో అతడి స్థానంలో కొత్త సారథిగా స్టార్ ప్లేయర్ మహ్మద్ రిజ్వాన్‌ను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఎంపిక చేసింది. యువ ప్లేయర్ సల్మాన్ అలీ ఆఘాను వైస్ కెప్టెన్‌గా నియమించింది. ఈ మేరకు మీడియా సమావేశంలో పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ ప్రకటన చేశారు. త్వరలో ఆస్ట్రేలియా, జింబాబ్వేలతో జరగనున్న వన్డే, టీ20 సిరీస్‌లకు జట్లలను పీసీబీ ఇదివరకే ప్రకటించింది. అయితే కెప్టెన్ పేరుని మాత్రం వెల్లడించలేదు. మీడియా సమావేశంలో ప్రకటిస్తామని అన్నారు. ఈ మేరకు మీడియా ముఖంగా ఇవాళ కొత్త పేరుని ప్రకటించారు.కాగా వన్డే, టీ20 ఫార్మాట్‌లో కెప్టెన్‌గా వైదొలగుతున్నట్టు అక్టోబర్‌లో బాబర్ ఆజం ప్రకటించాడు. వ్యక్తిగతంగా ఆటపై దృష్టి పెట్టాలనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నాడు. నిజానికి వన్డే వరల్డ్ కప్ 2023 సమయంలోనే కెప్టెన్‌గా బాబర్‌ను పక్కన పెట్టారు. అయితే మే నెలలో తిరిగి వన్డే, టీ20 ఫార్మాట్లకు కెప్టెన్‌గా నియమించారు. తాజాగా రిజ్వాన్‌ను కెప్టెన్‌గా నియమించడంతో బాబర్ మూడు ఫార్మాట్లలోనూ కెప్టెన్సీ నుంచి వైదొలగినట్టు అయ్యింది. కాగా కెప్టెన్‌గా తన అదృష్టం ఏవిధంగా ఉందో మహ్మద్ రిజ్వాన్ త్వరలోనే పరీక్షించుకోబోతున్నాడు. నవంబర్ 4న ఆస్ట్రేలియాలో పాకిస్థాన్ వన్డే సిరీస్ ఆడనుంది. మెల్‌బోర్న్‌లో తొలి వన్డే జరగనుంది. నవంబర్ 8న రెండవ, 10న మూడవ మ్యాచ్‌లు జరగనున్నాయి. 14వ తేదీ నుంచి టీ20 సిరీస్ ప్రారంభమవుతుంది. కాగా కెప్టెన్ రిజ్వాన్ జింబాబ్వేతో వన్డేల్లో మాత్రమే కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. టీ20 ఫార్మాట్‌కు వైస్-కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా కెప్టెన్‌గా వ్యవరిస్తాడు.

ఆస్ట్రేలియాతో వన్డేలకు పాకిస్థాన్ జట్టు: అమీర్ జమాల్, అబ్దుల్లా షఫీక్, అరాఫత్ మిన్హాస్, బాబర్ ఆజం, ఫైసల్ అక్రమ్, హరీస్ రవూఫ్, హసీబుల్లా (వికెట్ కీపర్), కమ్రాన్ గులామ్, మహ్మద్ హస్నైన్, మహ్మద్ రిజ్వాన్ (కెప్టెన్, వికెట్ కీపర్), ముహమ్మద్ ఇర్ఫాన్ ఖాన్, నసీమ్ షాహబ్, నసీమ్ షాహబ్ , సల్మాన్ అలీ అఘా, షాహీన్ షా అఫ్రిది

టీ20లకు జట్టు: అరాఫత్ మిన్హాస్, బాబర్ అజామ్, హరీస్ రవూఫ్, హసీబుల్లా, జహందాద్ ఖాన్, మహ్మద్ అబ్బాస్ అఫ్రిది, మహ్మద్ రిజ్వాన్ (కెప్టెన్, వికెట్ కీపర్), ముహమ్మద్ ఇర్ఫాన్ ఖాన్, నసీమ్ షా, ఒమైర్ బిన్ యూసుఫ్, సాహిబ్జాదా ఎ ఫర్హాన్, సల్మాన్ అఘాన్ అఫ్రిది, సుఫ్యాన్ మొకిమ్, ఉస్మాన్ ఖాన్.

# నాగోల్ బండ్లగూడ లో కేబీఆర్ స్వీట్స్ హౌస్ ను ప్రారంభించిన మాజీ మంత్రి

-కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఏమ్మెల్యేలు

ప్రజా స్వేచ్ఛ నాగోల్ , అక్టోబర్ 27:
నమ్మకం, నాణ్యత, తిను బండారాలను వినియోగ దారులకు అందించే వారిన్ని ఎప్పుడు ఆదరిస్తారని మాజీ మంత్రి. సూర్య పేట్ ఏమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు, ఆదివారం నాడు ఆయన ఎల్ బి నగర్ పరిధి లోని నాగోల్ బండ్లగూడలో పోచంపల్లి మండల సింగిల్ విండో ఛైర్మన్ భూపాల్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన కేబీఆర్ స్వీట్ హౌస్ ను ప్రారంభించారు, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వినియోగ దారులకు



నాణ్యమైన, స్వచ్ఛమైన స్వీట్స్ అందించాలన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ మాట్లాడుతూ స్వీట్స్ తయారీ వ్యాపారంలో ఉన్న అనుభవం తో కేబీఆర్ స్వీట్స్ మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు, అలాగే మాజీ ఏ మ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేబీఆర్ స్వీట్స్ కు మంచి ఆదరణ ఉందని మరింతగా వ్యాపార రంగంలో ముందుకు సాగాలని అన్నారు, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహ రెడ్డి, కేబీఆర్ స్వీట్స్ యాజ్యమని భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## ఎంగేజ్మెంట్ వేడుకలో పాల్గొన్న మధు యాష్కీ



ప్రజా స్వేచ్ఛ వనస్థలిపురం, అక్టోబర్ 27:
టూరిజం కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా కుమారుడు సాయికిరణ్ ఎంగేజ్మెంట్ వేడుక హస్తినాపురంలోని జీఎస్ఆర్ కన్వెన్షన్ లో జరిగింది. ఈ వేడుకలో టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరై కాబోయేదంపతులనుఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## కెటిఆర్ బామ్మర్ది.. జన్వాడ ఫాంహౌస్ లో రేవ్ పార్టీ భారీగా పర్మిషన్లు లేని ఫారిన్ లిక్కర్

శంకర్ పల్లి ప్రజా స్వేచ్ఛ అక్టోబర్ 27



జన్వాడలోని ఓ ఫాహౌస్ పై నార్సింగ్ పోలీసులు, సైబరాబాద్ ఎస్ ఓ టి పోలీసులు శనివారం రాత్రి దాడులు నిర్వహించారు. జన్వాడ రిజర్వ్ కాలనిలో ఉన్న ఫామ్ హౌస్ బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల దిగా గురించారు. భారీ శబ్దాలతో రాత్రి పార్టీ నడుస్తోందని వచ్చిన సమాచారం మేరకు.. పోలీసులు రైడ్స్ చేశారు. పోలీసులకు అక్కడ భారీగా డ్రగ్స్, ఫారిన్ లిక్కర్ బాటిళ్లు దొరికాయి. రేవ్ పార్టీలో 21 మంది పురుషులు, 14 మంది మహిళలు పాల్గొన్నారు. ఎక్సైజ్ శాఖ అనుమతి లేని 10.లీటర్ల ఫారిన్ లిక్కర్(7 బాటిళ్లు) పట్టుబడ్డింది. ఫామ్ హౌస్ పరిసర ప్రాంతాలు పోలీసులు సైఫర్ డాగ్స్ తో గాలిస్తున్నారు. రాజ్ పాకాల ఫాం హౌస్ జరిగిన రేవ్ పార్టీలో పాల్గొన్న వారికి పోలీసులు డ్రగ్స్ టెస్టులు చేశారు. పార్టీలో పాల్గొన్న ఓ వ్యక్తి కొకెయిన్ తీసుకున్నట్లు తేలింది. డ్రగ్ టెస్ట్ లో పాజిటివ్ రావడంతో ఆ వ్యక్తిపై ఎన్ డి పి డి యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. రాజ్ పాకాల ఫాం హౌస్ రేవ్ పార్టీలో దొరికిన ఫారిన్ లిక్కర్ బాటిళ్లను ఎస్ ఓ టి పోలీసులకు అప్పగించారు. పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

# జన్వాడ ఫామ్ హౌస్ లో డ్రగ్స్ వాడిన వారిని కఠినంగా శిక్షించాలి

-సిపిఎం చేవెళ్ల డివిజన్ కన్వీనర్ అల్లి దేవేందర్

శంకర్ పల్లి ప్రజా స్వేచ్ఛ అక్టోబర్ 27
శంకర్పల్లి మండల పరిధిలోని జన్వాడ గ్రామానికి సంబంధించిన ఫామ్ హౌస్ లో కొంతమంది బడాబాబులు రేవ్ పార్టీ నిర్వహించి అందులో డ్రగ్స్ వాడడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని, వారు ఎంతటి వారైనా ఉపేక్షించరాదని ప్రభుత్వాన్ని పోలీసు ఉన్నత అధికారులను డిమాండ్ చేశారు. మీడియాలో వస్తున్నట్టుగా రేవ్ పార్టీ నిర్వహించిన రాజు పాకాల పై పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలని వారికి డ్రగ్స్ ఎక్కడి నుంచి సరఫరా అయ్యాయో పూర్తిస్థాయి



విచారణ చేపట్టాలని నిందితులు ఎంతటి వారైనా చట్ట ప్రకారం శిక్షించాలని అన్నారు అలాగే చేవెళ్ల ఎక్సైజ్ పోలీసులు ఎంతమంది డ్రగ్స్ తీసుకున్నారో, ఎవరెవరికి పాజిటివ్ వచ్చిందో ఎంతమందిపై ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేశారు వెంటనే ఎఫ్ఐఆర్ కాపీ మీడియాకు విడుదల చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు అలాగే ఎస్ఓటి పోలీసులు దాడి చేసిన సమయంలో అక్కడి వీడియోలను వెంటనే విడుదల చేయాలని ఆ వీడియోలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరిని కూడా పోలీసులు గుర్తించి అరెస్టు చేయాలని అన్నారు జన్వాడకు కూతవేటు దూరంలో ఇక్ఫై ఐబీఎస్ విద్యాసంస్థ కూడా ఉందని ఇలాంటి విద్యా సంస్థలు ఉన్నటువంటి పరిసర ప్రాంతాలలో ఫామ్ హౌస్లలో డ్రగ్స్, కొకైన్ లాంటివి దొరకడం దురదృష్టకరమని వాటిపై ప్రభుత్వం పోలీసులు ఉక్కు పాదం మోపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# గ్రామీణ ప్రజల గుండెల్లో .. పొంగులేటి మొదటి బాంబు..

- -రూరల్ ప్రాంత రోడ్లన్నీ బడాబాబులకు కట్టబెట్టే కుట్ర..
- -చంద్రబాబు విధానాలే రేవంత్ పాటిస్తున్నారు..
- -కేసీఆర్ నాయకత్వంలోనే అన్ని ప్రాంతాలకు రోడ్లు, విద్యుత్ ఇచ్చాం..
- -60 ఏండ్ల నిర్లక్ష్యాన్ని ఎండగట్టి.. పదేండ్లలో అద్భుత ప్రగతి సాధించినం..
- -రోడ్లతో పాటు విద్యుత్ ని కూడా కార్పొరేట్లకు చేర్చే కుట్ర..
- -అడ్డగోలుగా కట్టబెడతమంటే.. అడుగడుగునా అడ్డుకుంటాం..
- -కాంగ్రెస్ కుట్ర పూరిత ఆలోచన వెంటనే విరమించుకోవాలి..
- -మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి..




ప్రజా స్వేచ్ఛ సూర్యాపేట ఆగస్టు 27:
గ్రామీణ రోడ్లను బడబాబులకు కట్టబెట్టాలన్న కాంగ్రెస్ కుట్రతో సామాన్యులపై టాక్స్ భారం పెట్టేలా తీసుకున్న కాబినెట్ నిర్ణయంపై మండిపడ్డ జగదీష్ రెడ్డి.కొరియా నుంచి వచ్చిన పొంగులేటి అన్నట్టుగానే మొదటి బాంబును గ్రామీణ ప్రజల గుండెల్లో దించాడని, రూరల్ ప్రాంత రోడ్లన్నీ బడాబాబులకు కట్టబెట్టే కుట్రకు కాంగ్రెస్ పాల్పడుతుందని.. రేవంత్ రెడ్డి కూడా చంద్రబాబు విధానాలే పాటిస్తున్నారు తప్ప అభివృద్ధి గురించి ఆలోచన చేసే సోయిలేదని మాజీమంత్రి, సూర్యపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలోనే అన్ని ప్రాంతాలకు రోడ్లు, విద్యుత్ ఇచ్చామని,60 ఏండ్ల నిర్లక్ష్యాన్ని ఎండగట్టి కేవలం పదేండ్లలో అద్భుత ప్రగతి సాధించిన ఘనత బిఆర్ఎస్ పార్టీదన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఓట్లతో గెలిచి వారి పై బాంబులు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ మరోమారు తన విషబుద్ధిని ప్రదర్శించిందన్నారు. ఈ నిర్ణయంతో అన్ని రంగాల ప్రజలతో పాటు ఆటో డ్రైవర్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారబోతుందన్నారు. క్యాబినెట్ నిర్ణయం ప్రకారం ప్రైవేట్ కాంట్రాక్టర్లకు కట్టబెడితే ప్రజల పై మరింత భారం మోపినట్లయిద్దన్నారు. క్యాబినెట్ నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని.. బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన పోరాదుతుందన్నారు. రాష్ట్రాన్ని దోచి బడాబాబులకు కట్టబెటాలని చూస్తున్న కాంగ్రెస్ కుట్రలను అడుగడుగునా ఎండగడతామన్నారు. ప్రజల బతుకుల్లో చీకటి నింపే దుర్మార్గ ఆలోచన చేస్తున్న కాంగ్రెస్ కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తమ హయాంలోనే గ్రామాల నుండి పట్టణాలకు, పట్టణాల నుంచి జిల్లా కేంద్రాలకు, జిల్లా కేంద్రాలనుంచి రాజధానికి అనువైన కనెక్టింగ్ రోడ్లు వేశామన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే మూసీ దోపిడీ కుట్ర జరిగిందని.. ఇప్పుడు రోడ్ల పై పడ్డారని.. రోడ్ల లానే విద్యుత్ ని కూడా కార్పొరేట్ల చేతుల్లో పెడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే %=జ% తో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆటో సోదరుల జీవితాలు మరింత దుర్భరంగా మరతాయన్నారు. రాష్ట్రం పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళ్తుందని.. ముందుముందు ప్రపంచ బ్యాంకుకి అప్పగిస్తారేమోనని ఎద్దేవా చేశారు. ఇళ్ల నుండి బయటకు వెళ్తే ఇక పై టాక్సులు కట్టాల్సిన దుస్థితి తెచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఆలోచన చేస్తుందని.. ఏ ప్రాతిపదికన రోడ్లు కేటాయిస్తారో పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఇదే విధానం కొనసాగితే ఇక ఒక్కో జిల్లా ఒక కాంట్రాక్టర్ చేతుల్లోకి వెళ్తుందని.. దీని %దీ=వా% పార్టీగా అడ్డుకుంతామని.. ప్రజల పక్షాన పోరాడతామన్నారు. ప్రజలకు వ్యతిరేకంగా తీసుకుంటున్న కాంగ్రెస్ కుట్రపూరిత నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు.

## తెలంగాణ ఉద్యమ కారులను విస్మరిస్తే మరో పోరాటం తప్పదు

- ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ కందాల బల్దేవ్ రెడ్డి




తుర్కయంజాల్, ప్రజా స్వేచ్ఛ అక్టోబర్ 27:
ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం దాదాపు పది సంవత్సరాలు పాటు ఉద్యమాలు చేసిన తెలంగాణ ఉద్యమకారులను విస్మరిస్తే కాంగ్రెస్ పార్టీ పైన మరో పోరాటం తప్పదని రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ కందాల బల్దేవ్ రెడ్డి అన్నారు. ఫోరం అధ్యక్షులు చీమ శ్రీనివాస్ రావు పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నందిని హొటల్లో సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యమ నాయకుడిగా పేరు ప్రతిష్టలు సంపాదించి ఈ రాష్ట్రానికి 10 సంవత్సరాల పాటు సీఎంగా పనిచేసిన కేసీఆర్ కూడా ఉద్యమకారులను, మేధావులకు, విద్యార్థి లోకానికి సరియైన న్యాయం చేయకపోవడంతో కెసిఆర్ ను ఓడించిన చరిత్ర ఉద్యమకారులకు ఉందని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమ కారులకు 250 గజాల భూమిని కేటాయిస్తామని చెప్పడం జరిగిందని , ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమకారులు సొంత ఆస్తులు, భూములను విలువైన సమయాన్ని సర్వస్వం కోల్పోయి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 9 సోనియాగాంధీ పుట్టినరోజు లోపే ఉద్యమ కారుల గురించి సీఎం రేవంత్ రెడ్డి ఏదో ఒక ప్రకటన చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఉద్యమ తరహాలో మరో ఉద్యమం తప్పదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్, ఆర్గనైజింగ్ సెంటర్ నరేందర్ గౌడ్, బచ్చిగల్ల రమేష్, దక్షిణ తెలంగాణ మహిళా విభాగ అధ్యక్షులు దుగ్గాని శ్యామల , నక్క జంగయ్య , గౌని వీరస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శంకర్పల్లి గ్రంథాలయాన్ని ఆదోని గురించి మౌలిక వసతులు కల్పించండి

-గ్రంథాలయం ఛైర్మన్ కు విన్నవించిన తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

శంకర్ పల్లి ప్రజా స్వేచ్ఛ అక్టోబర్ 27
రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గా నియామకమైన ఎలుగంటి మధుసూదన్ రెడ్డిని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. శంకర్ పల్లి మండల గ్రంథాలయాన్ని ఆధునికరించి, మౌళిక వసతులు



కల్పించి యువత, విద్యార్థులు పోటీ పరీక్షలకు చదువుకునేలా మార్చాలని విన్నవించడం జరిగింది. మహాలింగాపురంలో గ్రంథాలయంల ఏర్పాటు, శంకర్ పల్లి మండలంలో ఉన్న అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో పుస్తకాలు అందించి గ్రంథాలయాలను అభివృద్ధి చెయ్యాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శంకరపల్లి మండల పిఎసిఎస్ డైరెక్టర్ కాడి గారి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునందన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి మునీర్ పాషా, శంకర్పల్లి మండలం అధ్యక్షులు అంజయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి, జిల్లా బాధ్యులు నారాయణ, సుదర్శన్, మోహన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మొగులయ్య, ఆర్థిక కార్యదర్శి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492